మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. ఫ్రీజీ, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 110 | కర్నూలు | బుధవారం 03-06-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

రావొద్దనడానికి మీరెవరు: పవన్ కల్యాణ్ ఫైర్

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన

తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై - మిగతా 2 లో

రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్

- పెట్టుబడుల కోసం రష్యా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్
- మాస్కోలో ఘనస్వాగతం పలికిన ఎన్నారైలు, ఎంబసీ అధికారులు
- ఆరు రోజుల పాటు కొనసాగనున్న పర్యటన
- సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పాల్గొననున్న లోకేష్
- పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఐటీ, మానవ వనరుల - మిగతా 2 లో

ఈ ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను

- వీలుంటే ఈ-సైకిళ్లు ఉపయోగిద్దాం: చంద్రబాబు
- ఓటర్ల జాబితా స్పెషల్ రివిజన్‌పై అప్రమత్తంగా ఉండాలని కేడర్‌కు సూచన
- ప్రభుత్వ పథకాలపై జూన్ 25 నుంచి 45 రోజుల పాటు ఇంటింటి ప్రచారానికి పిలుపు
- తాను కూడా సైకిల్‌పై ప్రచారంలో పాల్గొంటానని వెల్లడి
- వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దు.. మళ్లీ మళ్లీ గెలవాలని హితవు



తెలుగుదేశం పార్టీ శ్రేణులు జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజుల పాటు పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. "సైకిల్ పవర్ చూపుదాం... ప్రజలకు

రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి

స్వదేశీ రక్షణ రంగంలో భారత్ మరో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్?డీఓ), వైమానిక దళం - మిగతా 2 లో

అంతా కాగితాలకే పరిమితం! పూరీ జగన్నాథ్?

- సంస్కృతికి మ్యూజియం ఎప్పుడు?
- పూరీలో ఇప్పటికీ జగన్నాథ సంస్కృతికి అంకితమైన మ్యూజియం లేకపోవడంపై ఆవేదన
- కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ముందుకు సాగని జగన్నాథ బల్లభ్ మ్యూజియం ప్రాజెక్టు
- శంకుస్థాపన దశలోనే ఆగిపోయిన శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం

ప్రపంచ ప్రఖ్యాత శ్రీక్షేత్ర పూరీ- హిందువుల నాలుగు ధామాల్లో ఒకటిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆధ్యాత్మిక క్షేత్రం. ప్రతి ఏటా దేశ విదేశాల నుంచి - మిగతా 2 లో

మమత పార్టీకి భారీ షాక్

చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్?

- పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీకి చీలిక ముప్పు
- మహారాష్ట్ర శివసేన తరహా పరిణామాలు ఖాయమంటున్న నేతలు
- మమత సమావేశానికి దుమ్మా కొట్టిన ఎమ్మెల్యేలు, ఇద్దరిపై వేటు
- పార్టీ గుర్తు కోసం 50 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగడుతున్న అసమ్మతి వర్గం!

పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో తీవ్ర కలకలం చెలరేగుతోంది. తృణమూల్ కాంగ్రెస్ - మిగతా 2 లో

సీఎం విజయ్‌తో చిదంబరం అత్యవసర భేటీ ఎందుకోసం?

- రాజ్యసభ సీటు కాంగ్రెస్‌కు ఇవ్వాలని కోరినట్లు సమాచారం
- షణ్ముగం రాజీనామాతో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక
- అసెంబ్లీలో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల బలం
- కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు

టీవీకే ఏకపక్షంగా గెలిచే అవకాశం

తమిళనాడు రాజకీయాల్లో రాజ్యసభ ఉపఎన్నిక వేడి మొదలైంది. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌తో

దేశంలోనే 32,000 టన్నుల పసిడి.. ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం

- ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు
- బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం
- ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా
- దేశంలో 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయని అంచనా
- ప్రధాని పిలుపును స్వాగతించిన జ్యువెలరీ సంఘాలు, పరిశ్రమ వర్గాలు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ - మిగతా 2 లో

పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

- పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్
- రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం
- ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు

పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ - మిగతా 2 లో

రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం
- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి
- 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చామన్న సీఎం

ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్

ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలంగాణ - మిగతా 2 లో

రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్

మొదటిపేజీ తరువాయి – మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనకు వెళ్లారు. ఆరు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం రష్యా రాజధాని మాస్కో చేరుకున్నారు. మాస్కో విమానాశ్రయంలో లోకేష్‌కు భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిఖిలేశ్ గిరి, స్థానిక ఆంధ్ర ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) ఘన స్వాగతం పలికారు. ఆయన జూన్ 7 వరకు రష్యాలోనే పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగే అంతర్జాతీయ ఆర్థిక వేదిక (స్రా×జుఖీ 2026) సదస్సులో పాల్గొననున్నారు. ఇది రష్యాలో జరిగే కీలకమైన అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడుల సదస్సు. ఈ వేదికపై లోకేష్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా చేపడుతున్న చర్యల్లో ఈ పర్యటన ఒక భాగమని తెలుస్తోంది. పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు సదస్సు జరుగుతున్న కొద్దీ వెల్లడయ్యే అవకాశం ఉంది.

పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

మొదటిపేజీ తరువాయి – రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు. ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి – రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తయినప్పటికీ, స్వరాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన వెన్నెముకగా నిలిచిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 6 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే, కనీసం తమ పార్టీకైనా అనుమతి ఇవ్వాలని, తామే స్వయంగా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూనే, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమకారులకు ఆమె ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆమె కోరారు. అలాగే జూలై 2వ తేదీ లోపు అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ వేదికగా ఒక భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, పెద్ద ఎత్తున వంటా–వార్పు నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరవకుండా ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాలని హితవు పలికారు.

మమత పార్టీకి భారీ షాక్..

మొదటిపేజీ తరువాయి – (టీఎంసీ) పార్టీలో చీలిక ఖాయమనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మహారాష్ట్రలో శివసేన పార్టీకి ఎదురైన సంక్షోభంలాంటి పరిస్థితే ఇక్కడా పునరావృతం కానుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎదురైన ఓటమి, పార్టీ అంతర్గత పరిణామాలు ఈ వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పిలిచిన కీలక సమావేశానికి 80 మంది ఎమ్మెల్యేలకు గాను కేవలం 20 మంది మాత్రమే హాజరవడంతో ఆ సమావేశాన్ని రద్దు చేయాల్సి వచ్చింది. ఇది పార్టీలో అసమ్మతి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. మరోవైపు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో జూన్ 1న ఇద్దరు ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహాలను పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో అసంతృప్తి మరింత పెరిగింది. టీఎంసీ మాజీ నేత, ప్రస్తుత బీజేపీ మంత్రి తపస్ రాయ్ మాట్లాడుతూ, టీఎంసీ చీలిక దిశగా పయనిస్తోందని, అంతర్గత కుమ్ములాటలే దీనికి కారణమని వ్యాఖ్యానించారు. పార్టీ గుర్తు కోసం సుమారు 50 మంది ఎమ్మెల్యేలు ఏకతాటిపైకి వచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీని కొందరు హైజాక్ చేశారని బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. కోల్‌కతాలో తన పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మమతా బెనర్జీ భారీ ధర్నా నిర్వహించారు. "నేను పోరాడతాను లేదా చస్తాను" అని తేల్చి చెప్పారు. తమ పార్టీని బలహీనపరిచేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు.ం

దేశంలోనే 32,000 టన్నుల పసిడి.. ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి – ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.

ఏటా బిలియన్ల డాలర్లను వెచ్చించి బంగారం దిగుమతి

భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం. ఈ కారణంగా ఏటా బిలియన్ల కొద్దీ డాలర్లను వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం సుమారు 72.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది ముడి చమురు తర్వాత దేశ దిగుమతి బిల్లులో అతిపెద్దది. బంగారం దిగుమతులకు చెల్లింపులు యూఎస్ డాలర్లలో చేయాల్సి రావడం వల్ల, రూపాయి విలువపై ఒత్తిడి పెరిగి, కరెంట్ అకౌంట్ లోటు విస్తరిస్తోంది.

దేశంలోని గృహాలు, దేవాలయాల్లో నిరుపయోగంగా వేల టన్నుల బంగారం

ఈ సమస్యకు పరిష్కారంగానే ప్రధాని రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం దేశంలోని గృహాలు, దేవాలయాల్లో దాదాపు 30,000 నుంచి 32,000 టన్నుల బంగారం నిరుపయోగంగా ఉంది. ఈ పాత ఆభరణాలు, నాణేలు, మరియు ఇతర బంగారు వస్తువులను కరిగించి, శుద్ధి చేసి, 99.9% స్వచ్ఛమైన బంగారంగా మార్చవచ్చు. ఈ బంగారాన్ని తిరిగి కొత్త ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం వల్ల దిగుమతుల అవసరం తగ్గుతుంది.

రీసైక్లింగ్ విధానం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరం

పరిశ్రమ నిపుణులు సైతం ప్రధాని ప్రతిపాదనను సమర్థిస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సీఈఓ కీయుర్ షా అంచనా ప్రకారం దేశంలో ఉన్న మొత్తం బంగారంలో కేవలం 1% ఏటా రీసైక్లింగ్‌కు వచ్చినా, మన దిగుమతులు 25 నుంచి 30 శాతం వరకు తగ్గుతాయి. స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ పరిశోధన హెడ్ సంతోష్ మీనా మాట్లాడుతూ, వ్యవస్థీకృత రీసైక్లింగ్ విధానం విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడమే కాకుండా వాణిజ్య లోటును నియంత్రించి, దేశాన్ని ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తుందని వివరించారు. ప్రధాని పిలుపును జ్యువెలరీ సంఘాలు స్వాగతించాయి. పాత బంగారాన్ని మార్చుకునే వారికి తక్కువ తరుగుతో కొత్త డిజైన్లు అందించే కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించాయి. మరోవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉండటంతో వివాహాలు, ఉన్నత విద్య వంటి అవసరాల కోసం పాత నగలను మార్చుకోవడం వినియోగదారులకు కూడా లాభదాయకంగా మారింది. మొత్తంమీద దిగుమతి చేసుకునే వినియోగదారుగా కాకుండా, దేశంలో ఉన్న వనరులనే సమర్థంగా వాడుకునే ఆర్థిక వ్యవస్థగా మారాలనేది ఈ పిలుపు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

ఈ ప్రచారంలో నేను కూడా పాల్గొంటాను

మొదటిపేజీ తరువాయి – చేరువవుదాం" అనే నినాదంతో ఇంటింటి ప్రచారం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రచారంలో తాను కూడా పాల్గొంటానని, సైకిల్‌పైనే ప్రజలను కలుస్తానని ఆయన ప్రకటించారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై జరిగిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

సైకిల్ పవర్ చూపుదాం.. ప్రజలకు చేరువవుదాం

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని చంద్రబాబు సూచించారు. "జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు, 45 రోజుల పాటు ఇంటింటి ప్రచారం చేపట్టాలి. రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రతి గడపకు వివరించాలి. ఈ ప్రచారంలో భాగంగా సైకిళ్ల మీద వెళ్లి ప్రజలను కలవాలి. వీలైతే ఈ–సైకిళ్లు వాడాలి. నేను కూడా సైకిల్ మీదే ప్రచారంలో పాల్గొంటాను" అని ప్రకటించారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకోవడం, తాను నాలుగోసారి సీఎంగా కొనసాగడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల విజయాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదేశించారు.

కార్యకర్తల సంక్షేమమే పార్టీకి ముఖ్యం

టీడీపీ అనేది అందరి పార్టీ అని, ప్రతి వర్గాన్ని ఓన్ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. "సోషల్ రీ–ఇంజనీరింగ్‌తో పదవులు, సీట్లు కేటాయించాం. నామినేటెడ్ పదవుల్లోనూ ఇదే సూత్రాన్ని పాటిస్తున్నాం. కార్యకర్తల సాధికారత, సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ టీడీపీ. మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా, వారి పిల్లల చదువులకు ప్రత్యేక పాఠశాల, నైపుణ్య శిక్షణతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. ప్రతి కార్యకర్త ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతైనా ఖర్చు చేస్తాం" అని భరోసా ఇచ్చారు. నాయకులు కూడా కార్యకర్తలను ఆదుకునే విషయంలో ఇదే విధంగా ఆలోచించాలని సూచించారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో రాష్ట్రానికి పోయిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చామని తెలిపారు.

వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దు

కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలకు ఆయన కీలక సూచనలు చేశారు. "కొత్త ఎమ్మెల్యేలు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు. మళ్లీ మళ్లీ గెలవాలి. అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి కూడా ఓట్లను ప్రభావితం చేస్తుంది. ప్రజల కోసం ఎంత పని చేసినా నోరు అదుపులో పెట్టుకోకుంటే నష్టం జరుగుతుంది. కార్యకర్త నుంచి నాయకుడి వరకు ప్రతి ఒక్కరికీ క్యారెక్టర్, ట్రస్ట్ చాలా ముఖ్యం," అని హితవు పలికారు.

తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

మొదటిపేజీ తరువాయి – ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

విభజన తీరునే వ్యతిరేకించాను

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లు ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి – డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

సీఎం విజయ్‌తో చిదంబరం అత్యవసర భేటీ.. ఎందుకోసం?

మొదటిపేజీ తరువాయి – సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రం నుంచి ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి ఉపఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

కాంగ్రెస్ అభ్యర్థన

కొత్తగా అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బయట నుంచి మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అసెంబ్లీలో ఆ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తమ పార్టీ అభ్యర్థికి అధికార కూటమి మద్దతు ఇవ్వాలని చిదంబరం సీఎం విజయ్‌ను కోరారని తెలుస్తోంది. హైకమాండ్ సూచన మేరకే ఆయన ముఖ్యమంత్రిని కలిసినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఎందుకు ఈ ఉపఎన్నిక?

గతంలో ఏఐఏడీఎంకే తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న షణ్ముగం ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మైలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దాంతో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఈ స్థానాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాల ప్రకారం ఈ సీటును గెలుచుకునే పూర్తి అవకాశం అధికార టీవీకే కూటమికే ఉంది.

సీఎం విజయ్ నిర్ణయం ఏంటి?

తమిళనాడు అసెంబ్లీలో టీవీకే పార్టీకి సొంతంగా 107 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మిత్రపక్షాల మద్దతు కూడా ఉండటంతో ఆ పార్టీ ఏకపక్షంగా గెలిచే పరిస్థితి ఉంది. అయితే ఈ సీటును కాంగ్రెస్‌కు కేటాయించాలా? లేదా తమ పార్టీ అభ్యర్థినే బరిలోకి దించాలా? అనే అంశంపై సీఎం విజయ్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనిపై తమ పార్టీ సీనియర్ నాయకులు, కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామని విజయ్ పేర్కొన్నట్లు తెలుస్తోంది.

రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

మొదటిపేజీ తరువాయి – సంయుక్తంగా 'రుద్రమ్–2' క్షిపణిని విజయవంతంగా పరీక్షించాయి. గగనతలం నుంచి ఉపరితల లక్ష్యాలను ఛేదించే ఈ క్షిపణిని సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానం నుంచి ప్రయోగించినట్లు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జరిపిన పలు రకాల పరీక్షల్లో రుద్రమ్?–2 క్షిపణి అన్ని ప్రమాణాలను అందుకున్నట్టు వెల్లడించారు. క్షిపణి ప్రయోగం తర్వాత మార్గాన్ని స్వయంగా నిర్ణయించుకుని అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్టు పేర్కొన్నారు. ఒడిశాలోని చాందీపుర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో ఈ పరీక్షను నిర్వహించారు. క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్?డీఓ, వైమానిక దళం, క్షిపణి తయారీలో పాలుపంచుకున్న ఇతర సంస్థలను ఆయన ప్రశంసించారు.

మూతపడిన జిల్లా మ్యూజియం

పూరీ జిల్లా మ్యూజియం పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. శ్రీక్షేత్ర చరిత్రకు సంబంధించిన అనేక విలువైన వస్తువులు అక్కడ ఉన్నప్పటికీ నిర్వహణ లేకపోవడంతో మ్యూజియం దాదాపు మూతపడింది. ఒకప్పుడు జిల్లా పాఠశాల సమీపంలోని అద్దె భవనంలో నడిచిన ఈ మ్యూజియంలో ప్రస్తుతం సిబ్బంది కూడా లేరని సమాచారం. ఫలితంగా సందర్శకులకు తలుపులు మూసివేశారు.

శంకుస్థాపనకే పరిమితమైన శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం

శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం ప్రాజెక్టుకు 2008 ఫిబ్రవరి 29న శంకుస్థాపన జరిగింది. అప్పటి రెవెన్యూ మంత్రి మహేశ్వర్ మహంతి దీనికి శిలాఫలకం ఆవిష్కరించారు. బలియాపండా ప్రధాన రహదారి వద్ద 4 ఎకరాలకు పైగా భూమిలో మ్యూజియాన్ని నిర్మించాలని నిర్ణయించారు. సుమారు రూ.9.27 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు చేపట్టాలని ప్రతిపాదించారు. మొదటి దశలో రూ.25 లక్షలు విడుదల చేసి ప్రహరీ గోడ నిర్మించారు. తాగునీటి సదుపాయం కూడా కల్పించారు. అయితే ఆ తర్వాత ప్రాజెక్టు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రస్తుతం ఆ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు చెబుతున్నారు.

త్వరలో పనులు ప్రారంభమవుతాయా?

శ్రీమందిర్ నిర్వహణ కమిటీ సభ్యుడు మధుసూదన్ సింఘారీ స్పందిస్తూ, జగన్నాథ బల్లభ్ మ్యూజియంపై ఇప్పటికే కమిటీలో చర్చ జరిగిందన్నారు. జగన్నాథ బల్లభ్ ఉద్యానవనాన్ని భవ్యంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా శ్రీమందిరం సమీపంలో జగన్నాథ సంస్కృతికి సంబంధించిన వివరణ కేంద్రాన్ని

అంతా కాగితాలకే పరిమితం! పూరీ జగన్నాథ్?

మొదటిపేజీ తరువాయి – లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. అయితే జగన్నాథ సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర గురించి సమగ్ర సమాచారం అందించే ఒక మ్యూజియం కూడా లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. శ్రీక్షేత్రాన్ని ప్రపంచ స్థాయి వారసత్వ నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెబుతున్నా, జగన్నాథ సంస్కృతిని పరిచయం చేసే మ్యూజియం లేకపోవడంపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పూరీలో ఉన్న జిల్లా మ్యూజియం, నేతాజీ మ్యూజియం దాదాపు మూతపడిన పరిస్థితిలో ఉన్నాయి. సిబ్బంది కొరత, నిర్వహణ లోపాల కారణంగా పర్యాటకులకు అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో పూరీకి వచ్చే వేలాది మంది సందర్శకులు జగన్నాథ సంస్కృతి, శ్రీక్షేత్ర చరిత్ర, సంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఇప్పటికే ఎన్నో ఏళ్ల క్రితమే జగన్నాథ బల్లభ్ మ్యూజియం, శ్రీక్షేత్ర సాంస్కృతిక మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రకటించినా అవి ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో ఆ ప్రాజెక్టులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ముందుకు సాగని జగన్నాథ బల్లభ్ మ్యూజియం

2011లో జగన్నాథ బల్లభ్ మఠాన్ని అభివృద్ధి చేసి అక్కడ మ్యూజియం ఏర్పాటు చేయాలని శ్రీమందిర్ పరిపాలన ప్రణాళిక రూపొందించింది. ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులు ముందుగా జగన్నాథుడి చరిత్ర, సంప్రదాయాల గురించి తెలుసుకునేలా ఆ మ్యూజియాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్టు చేపట్టారు. దీనికోసం సుమారు రూ.17 కోట్ల నిధులు కేటాయించారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2015లో నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. అనంతరం 2017లో జగన్నాథ బల్లభ్ ప్రాంతాన్ని హెరిటేజ్ పార్క్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఇందుకోసం రూ.30 నుంచి రూ.40 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు. అయితే మ్యూజియం భవనం నిర్మాణం జరిగినప్పటికీ ఇప్పటివరకు అందులో మ్యూజియం ఏర్పాటు కాలేదు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనం ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. సరైన వినియోగం లేకపోవడంతో అది శిథిలావస్థకు చేరుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మ్యూజియం అవసరం ఎంతో!

పూరీ ఒక చారిత్రక నగరమని, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యాటకులకు జగన్నాథ సంస్కృతి గురించి వివరించే కేంద్రం తప్పనిసరిగా ఉండాలని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులు శ్రీమందిరంలోకి ప్రవేశించలేని పరిస్థితుల్లో, మ్యూజియం ద్వారా వారికి జగన్నాథ సంప్రదాయాలను పరిచయం చేయవచ్చని చెబుతున్నారు. రథయాత్ర నమూనాలు, రథచక్రాలు, మహాప్రభువు విభిన్న వేషాలు, ఆలయంలో జరిగే పండుగల ఫొటోలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన వివరాలు ఒకేచోట అందుబాటులో ఉంటే పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందన్నారు. మహాప్రభువు వేషాలు, నిత్యకర్మలు, పండుగలు, ఆచారాలపై సమాచారం అందించేలా కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా

నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ విజయ సునీత..

మార్కాపురం జూన్ 2 (శ్రీ చక్ర): మార్కాపురం డి ఆర్ డి ఏ,వెలుగు సిబ్బంది టెక్నాలజీని అందిపుచ్చుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు.కొనకనమిట్ల మండల కేంద్రంలో మంగళవారం డీ ఆర్ డీ ఏ, వెలుగు సిబ్బందికి నూతన ల్యాప్ ట్యాప్ ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలోని మొదటిసారి మార్కాపురం జిల్లాలోనే వెలుగు సిబ్బందికి ల్యాప్ ట్యాప్ లను అందజేయడం జరుగుతుందన్నారు.వీటివల్ల ప్రాజెక్టులో అమలయ్యే ప్రతి కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవచ్చన్నారు.రుణ వార్షిక జీవనాపాదుల సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.కొత్త జిల్లాకు అనుగుణంగా ప్రాజెక్టు కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించి జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించారు.అనంతరం వారికి రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి పలు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో మొత్తం 23 మందికి ఏపీఎం లకు,ఇద్దరు డీపీఎం లకు కలెక్టర్ నూతన ల్యాప్టాప్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీ ఆర్ డీ ఏ పీడీ బి.శివ నారాయణ,ఏపీ డి నీలకంఠారెడ్డి,డిపిఎం దానం,స్త్రీనిధి ఏజీఎం చిన్న మల్లయ్య,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల అభివృద్ధికి ఏఐ టెక్నాలజీ మరింత తోడ్పాటు కలెక్టర్

మార్కాపురం జూన్ 2 (శ్రీ చక్ర: మార్కాపురం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఏఐ టెక్నాలజీతో చిన్నారుల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ బజార్ లో ఉన్న సాయి కళ్యాణ మండపంలో 'ఏఐ ఎనెబుల్డ్ స్క్రీనింగ్ ఫర్ 0-6 సంవత్సరాల చిన్నారుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఐదు ప్రధాన అంశాలను స్క్రీనింగ్ చేస్తారని తెలిపారు. స్థూల చలనం, సూక్ష్మ, భాష, జ్ఞాన శక్తి, సామాజిక భావోద్వేగ అంశాలు ఏ దశలో ఉన్నాయో దీని ద్వారా తెలుస్తుందన్నారు. పిల్లలు సాధారణంగా వచ్చే 4ణ జబ్బులు అనగా అవయవ లోపాలు, విటమిన్ లోపాలు, జబ్బులు, ఎదుగుదల లోపాలు వీటన్నింటిని స్క్రీనింగ్ చేసి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపిస్తారన్నారు. చిన్నారుల్లో మొబైల్, ల్యాప్ ట్యాప్ ల వాడకం తగ్గించడంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు . అంతేగాక దీని ద్వారా ఆటిజం, అతి చురుకుదనం పిల్లలను గుర్తించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు వ్యక్తిత్వాన్ని, మంచి అలవాట్లను పెంపొందించాలని సూచించారు. ఐసిడిఎస్ శాఖ ఐవిఆర్ సర్వేలో వెనుకబడి ఉందని ప్రజల సంతృప్తి మేరకు పని చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డి. చంద్రశేఖర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఎ. సుజన్, జిల్లా టిబీ అధికారి కే. రాహుల్, డీపీఎంవో జగదీశ్, ఐసిడిఎస్ ఇంచార్జి పీడీ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీగా పదోన్నతి పొందిన కురుసం విజయ శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆదివాసీ ఉద్యోగ సంఘాలు

జీలుగుమిల్లి జూన్ 2 (శ్రీ చక్ర): ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతామైన పోలవరం మండలం గార్లగొయ్యి గ్రామానికి చెందిన కుర్సశీ విజయ్ శేఖర్ డీఎస్పీ పదోన్నతి పొందిన సందర్భంగా విజయవాడలో వారి గృహమునందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జీలుగుమిల్లి మండలం సభ్యుడు హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ తెలిజేసియున్నారు. కష్టపడి చదివితే చదువు విలువను పెంచుతుందని సమాజంలో మంచి గుర్తింపునిస్తుంది అనడానికి ఐపీఎస్ విజయ్ శేఖర్ నిదర్శనమని వారిని ఆదర్శంగా తీసుకొని మన పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి యొక్క యువత కష్టపడి చదివి ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించుకోవాలని మీరు మరొకరికి ఆదర్శం కావాలని కోరడం జరిగింది

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారంరెడ్డి. శ్రీధర్ రెడ్డి

భవిష్యత్తులో ఎమ్మెల్యే సునీల్ అన్న ను మంత్రి పదవిలో చూడాలన్నదే తమ కోరిక...

కోట :జూన్ 2 (శ్రీ చక్ర): గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మంచివారు,ప్రజా సేవకులు,పేద ప్రజల పెన్నిధి,చెరగని చిరునవ్వు, చెదరని ఆత్మవిశ్వాసం,మాట ఇస్తే తప్పనితనం,పేదల గురించే ఆలోచించే తత్వం,అన్నీ కలబోసిన నాయకుడు జన హృదయనేత అని కోట మండల రైతు అధ్యక్షులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా కార్యకర్తలకు వెన్నంటుండే ధైర్యం నా అంటే నమ్ముకున్న వారికోసం నీ అంటే నీడలా ఉండే మా ప్రియతమ ఎమ్మెల్యే సునీల్ అన్నగారని కొనియాడారు.ఇలాంటి డైనమిక్ లీడర్ గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సునీల్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు అని చెప్పారు.ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని,మీకు మీ కుటుంబానికి ఆ భగవంతుడులి అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.అలాగే రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో గొప్ప పదవులు సాధించాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత

అవగాహన ర్యాలీ నిర్వహణ..

మార్కాపురం జూన్ 2 (శ్రీ చక్ర): మార్కాపురం.రాబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5) పురస్కరించుకుని పట్టణం లో పర్యావరణ అవగాహన ర్యాలీ మార్కాపురం అటవీ శాఖ మరియు 'మానవత' సంస్థ మార్కాపురం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.అటవీ శాఖ డీఎఫ్ఓ మరియు వారి బృందం,అలాగే మానవత సంస్థ సభ్యులు అటవీ కార్యాలయం లోపల,బయట పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ప్రజలలో పర్యావరణం, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం రేంజ్" ఆధ్వర్యంలో "స్వచ్ఛ గావ్ – సురక్షిత్ జలవాయు" (పరిశుభ్రమైన గ్రామం – సురక్షితమైన వాతావరణం) అనే ప్రధాన నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు సాగింది.ఈ సందర్భంగా ప్రదర్శించిన ఫ్లెక్సీలు, బ్యానర్ల ద్వారా పలు ముఖ్యమైన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.స్వచ్ఛమైన గ్రామం, పచ్చని భవిష్యత్తు చెట్లను నాటండి,భూమిని రక్షించండి అని పేర్కొన్నారు.నీటిని ఆదా చేయండి,భూమిని రక్షించండని తెలిపారు.వ్యర్థాలను తగ్గించండి,ప్రకృతిని పునరుద్ధరించండన్నారు. సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ చేపట్టిన ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో పాలుపంచుకునే అవకాశం.కల్పించినందుకు,తమను ఆహ్వానించినందుకు అటవీ శాఖ అధికారులకు 'మానవత' సంస్థ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అధికారుల మరియు స్వచ్ఛంద కార్యకర్తల సమష్టి కృషితో జరిగిన ఈ కార్యక్రమం మార్కాపురం ప్రజల్లో పర్యావరణంపై గొప్ప చైతన్యాన్ని రగిలించింది.ఈ కార్యక్రమం లో స్వఈచ్ఛంద సంస్థ చైర్మన్ శ్రీ గుంటకల్ సుబ్బారెడ్డి, మానవత సేవా సంస్థ జిల్లా కన్వీనర్. గుంటక.వనజాక్షి,కృష్ణారావు, సెక్రెటరీ తడికమళ్ళ శ్రీను బచ్చు సుబ్రహ్మణ్యం ఆర్ కేజీ నరసింహం చిన్నికృష్ణ.గౌడ్ .మరియు సభ్యులు అందరికి పాల్గొన్నారు డిప్యూటీ.డైరెక్టర్.వారు.అభినందనలు తెలియజేశారు. ప్రతి కార్యక్రమంలో మేము పాల్గొంటాము అని మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ మార్కాపురం పిచ్చి రెడ్డి ఏ ఓ ఖాజా మొహిద్దీన్,చంద్ర మౌళి డి వై ఆర్ ఓ నాగరాజు,డి వై ఆర్ ఓ నాగులవరం ప్రసాదరెడ్డి,మరియు బీట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఈ ఏడాది జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుదలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): ఈ ఏడాది జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుదలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మత్స్య శాఖ డిడి ని ఆదేశించారు. మంగళవారం సుంకేసుల డ్యాం వద్ద చేపల విత్తనోత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మత్స్యశాఖ చేపల విత్తనోత్పత్తి (సీడ్ ప్రొడక్షన్) కేంద్రాన్ని పరిశీలిస్తూ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి సామర్థ్యం, చేపల పెంపకానికి సంబంధించిన ఏర్పాట్ల గురించి మత్స్య శాఖ డిడి ని అడిగి తెలుసుకున్నారు. చేపల విత్తనోత్పత్తి (సీడ్ ప్రొడక్షన్) కేంద్రంలో చేపల విత్తనోత్పత్తి లక్ష్యాలు, ప్రస్తుత పరిస్థితులు, చేపల పెంపక చెరువులు, హ్యాచింగ్ పూల్స్, ఆర్‌సీసీ ట్యాంకుల పనితీరు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చేపల విత్తనోత్పత్తి లక్ష్యాలను గణనీయంగా పెంచిన నేపథ్యంలో లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మత్స్యశాఖ డిడి ని ఆదేశించారు. కేంద్ర పరిధిలోని చెరువులలో పేరుకుపోయిన పూడిక తొలగింపు (డీసిల్టింగ్), పొదలు, కలుపు మొక్కల తొలగింపు (జంగిల్ క్లియరెన్స్) పనులను చేపట్టాల్సిన అవసరాన్ని మత్స్య శాఖ డిడి కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళగా, సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసిసమర్పించాలని కలెక్టర్ మత్స్య శాఖ డిడి ని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మత్స్య శాఖ డిడి రంగనాథ్ బాబు, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లోకి నీటి ప్రవాహం పెంపే లక్ష్యంగా కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): చెరువుల్లోకి నీటి ప్రవాహం పెంపే లక్ష్యంగా కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జలధార జలహారతి కార్యక్రమం కింద కర్నూలు మండలం తొలిసాపురం గ్రామం చెరువుకు సంబంధించిన కాలువలో జేసీబీ తో చేపట్టిన పనులను, తొలిసాపురం గ్రామ చెరువులో ఉపాధి హామీ శ్రామికులతో చేయిస్తున్న పూడిక తీత పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువుల్లోకి వర్షపు నీరు సక్రమంగా చేరేలా కాలువల పూడికతీత పనులను వేగవంతంగా చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువు కట్టపై పెరిగిన పిచ్చి చెట్లు, కంపలను కూడా తొలగించి చెరువు కట్టను పూర్తిగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చెరువులోకి నీటిని తీసుకువచ్చే వంకలో పూడికతీత పనులు చేపట్టారని, ఇప్పటివరకు సుమారు 360 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన భాగాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 21 ఎంసీఎఫ్‌టీ (మిలియన్ క్యూబిక్ ఫీట్) సామర్థ్యం కలిగిన తొలిసాపురం చెరువులో వర్షపు నీరు పూర్తిస్థాయిలో నిల్వ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. చెరువు పనులు పూర్తయిన అనంతరం మరో ప్రధాన కాలువలో కూడా పూడికతీత, శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన పనుల ఫలితంగా వర్షాకాలంలో నీటి ప్రవాహం మెరుగుపడి చెరువులు నిండడంతో పాటు రైతులకు సాగునీటి లభ్యత పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

పూడికతీతతో భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం

ఉపాధి శ్రామికులకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, బాల్య వివాహాల నిర్మూలన, అక్షరాంధ్రపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి. కలెక్టర్ చెరువును పరిశీలిస్తూ చెరువు పూడికతీత పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. చెరువులో ప్రస్తుతం చేపడుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలిస్తూ ప్రస్తుతం తొలగించిన లోతును మరింత పెంచి, పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా చెరువు నుంచి తొలగించిన మట్టిని ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెరువు గట్టు వెంట వరుసగా, క్రమబద్ధంగా నిల్వ చేయాలని కలెక్టర్ సూచించారు. చెరువు గట్టు బలోపేతానికి ఉపయోగపడే విధంగా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువుల పూడికతీతతో భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఉపాధి హామీ శ్రామికులతో సమావేశమైన కలెక్టర్, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభానికి ముందుగా చేపట్టాల్సిన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంపై అవగాహన కల్పించారు. రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆడ పిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలని, బాల్యవివాహాలు చేయకూడదని కలెక్టర్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమంపై కూడా కలెక్టర్ శ్రామికులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని, నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ఇక్కడున్న నిరక్షరాస్యులుగా ఖచ్చితంగా అక్షరాంధ్ర కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తొలిసాపురం గ్రామ రైతులను పొలం పిలుస్తోంది కార్యక్రమానికి పిలిపించి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రియాజ్ అహ్మద్, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు

మంత్రాలయం , జూన్ 2,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయ లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి , కర్నూలు జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు పన్నగా వెంకటేష్ స్వామి , పూజారి వ్యాసరాజస్వామి అధ్వర్యంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు మధ్య మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పన్నగా హోటల్లో దగ్గర టీడీపీ నేత పన్నగా వెంకటేష్ స్వామి , పూజారి వ్యాసరాజస్వామి , మాధవరం అమర్నాథ్ రెడ్డి లు కేక్ కట్ చేసి, బాణా సంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి తిక్కారెడ్డి కి రాఘవేంద్రస్వామి ఆశీస్సులు ఆయూరోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హండే హనుమంతు , వట్టెప్ప చిన్న సుంకప్ప , ఏబు , చిన్నభీమ , వట్టెప్ప నరసింహ , మొండి హనుమంతు , సున్నం రఘు , సున్నం రామకృష్ణ , గనెకంటి గురురాజ్ , చెట్నెహాళ్ళితిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు ప్రజా వ్యతిరేక పాలనను ఎండగట్టిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే కాటసాని

నంద్యాల, జూన్ 02 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అన్యాయాలను తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో రూపొందించిన పోస్టర్ మరియు బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన టీడీపీ ప్రభుత్వం, ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువత సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని ఆయన ఆరోపించారు.కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, గడిచిన రెండేళ్లలో వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.సూపర్ సిక్స్ పేరుతో మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాకపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని విమర్శించారు.ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రచారానికే పరిమితమైన ప్రభుత్వం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల సమస్యలు వంటి కీలక అంశాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెప్పడం చంద్రబాబు నాయుడు రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజలకు జరిగిన ఈ మోసాన్ని ప్రతి ఇంటికీ చేరవేసేందుకు, ప్రభుత్వం చేసిన వాగ్దానాల ఉల్లంఘనలను ప్రజలకు వివరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచడం వైఎస్సార్‌సీపీ బాధ్యతగా భావిస్తోందని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, సిఈసి మెంబర్ పీపీ నాగిరెడ్డి మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీలు, కుల వివక్షకు తావులేకుండా సమానత్వ సమాజ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలి

ప్రజల పట్ల సహానుభూతితో స్పందించి పిటిషన్లను సకాలంలో పరిష్కరించాలి

నంద్యాల, కర్నూలు జిల్లాలను అట్రాసిటీ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎస్సీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ప్రతిపాదన

ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్

నంద్యాల, జూన్ 02 (శ్రీచక్ర): షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, కుల వివక్ష నిర్మూలన మరియు ఎస్సీ/ఎస్టీ చట్టాల సమర్థ అమలుపై అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. ప్రజల సమస్యల పట్ల సహానుభూతితో స్పందిస్తూ, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను సకాలంలో పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, పీసీఆర్ యాక్ట్ అమలు, భూ సమస్యలు, రిజర్వేషన్ల అమలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆర్డీఓలు, డీఎస్పీలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు మరియు జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఎస్. చిన్న రాముడు, కమిషన్ సభ్యులు మేకల భిక్షం, డా. పి. గౌతం రాజు, డీఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కమీషన్ ఛైర్మన్ జవహర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కుల వివక్ష వివిధ రూపాల్లో కొనసాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత చొరవతో పనిచేయాలని సూచించారు. ప్రజల పట్ల సానుభూతి, సేవాభావం అధికారుల్లో ఉండాలని, "రేపటి పని ఈరోజే చేయి – ఈరోజు పని ఇప్పుడే చేయి" అనే సూత్రంతో విధులు నిర్వర్తించాలని కోరారు. నంద్యాల, కర్నూలు జిల్లాలను అట్రాసిటీ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఈ ప్రాంతంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 61 పిటిషన్లు అందగా, వాటిలో ఎస్సీ కమిషన్ కార్యదర్శికి 2, జిల్లా కలెక్టర్‌కు 47, జిల్లా ఎస్పీకి 11, నంద్యాల ఆర్డీఓకు 1 పిటిషన్ చొప్పున అందినట్లు తెలిపారు. అందిన పిటిషన్లలో కేవలం 11 కేసులకు మాత్రమే యాక్షన్ టేకెన్ రిపోర్టులు (ఆూ=లు) సమర్పించబడగా, మిగిలిన కేసులకు సంబంధించిన నివేదికలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు." కమిషన్ నుంచి వచ్చిన ప్రతి నోటీసుకు సకాలంలో స్పందించి ఏటీఆర్‌లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక అధికారిని నియమించి కమిషన్‌తో సమన్వయం కొనసాగించాలని

సూచించారు. అట్రాసిటీలు కేవలం కుల వివక్ష రూపంలోనే కాకుండా భూమి, ఆర్థిక మోసాలు, సేవా సంబంధిత అంశాల్లో కూడా జరుగుతున్నాయని తెలిపారు. తప్పుడు కేసులు, వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు కమిషన్ తరఫున ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను గ్రామాలకు పంపనున్నట్లు వెల్లడించారు. ప్రజల ముందు అధికారులు ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడంలో అధికారులు చూపే నిబద్ధతే ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ/ఎస్టీ పీఓఏ చట్టం అమలు, భూ సమస్యల పరిష్కారం, రిజర్వేషన్ల అమలు, పీజీఆర్ఎస్ పిటిషన్ల పరిష్కారం, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 19.30 లక్షల జనాభా ఉండగా, అందులో 18 నుంచి 19 శాతం వరకు షెడ్యూల్డ్ కులాల జనాభా ఉన్నట్లు వివరించారు. జిల్లాలో 7 నియోజకవర్గాలు, 4 రెవెన్యూ డివిజన్లు, 30 మండలాలు, 6 అర్బన్ లోకల్ బాడీలు, 489 గ్రామ పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసే దిశగా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. జిల్లా ఎస్సీ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఎస్సీలపై జరిగే నేరాల సంఖ్య గత రెండేళ్లతో పోలిస్తే గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. 2024లో 117 కేసులు నమోదవగా, 2025లో 71 కేసులకు తగ్గాయని, 2026 ఏప్రిల్ 30 నాటికి కేవలం 8 కేసులు మాత్రమే నమోదయ్యాయని వివరించారు. శారీరక దాడులు, లైంగిక దాడుల కేసుల్లో కూడా స్పష్టమైన తగ్గుదల నమోదైందన్నారు. జిల్లాలో మొత్తం 46 అండర్ ఇన్వెస్టిగేషన్ (ఖ×) కేసులు ఉండగా, వాటిలో 31 కేసులకు చార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు తెలిపారు. మిగిలిన కేసులు సాక్షుల విచారణ, భూ రికార్డుల సేకరణ, కోర్టు స్టేలు తదితర కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో ఎస్సీ లబ్ధిదారులకు మంజూరైన గోకులాల వివరాలను ఎస్సీ కమిషన్ ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. గోకులాల ద్వారా పాడి రైతుల ఆదాయం పెరగడంతో పాటు వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో ఎస్సీ లబ్ధిదారులకు సీనియారిటీ జాబితా ప్రకారం ఇప్పటివరకు 46 బోరు కనెక్షన్లు మంజూరు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ వివరించారు. పదో తరగతి ఫలితాలపై సమీక్షిస్తూ, ఉత్తీర్ణత శాతం మరియు విద్యార్థుల సంఖ్యపై డీఈఓను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలుగు సబ్జెక్టులో ఎక్కువ మంది విద్యార్థులు విఫలమైన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రుద్రవరం మండలానికి చెందిన మధ్యాహ్న భోజన పథకం ఆయాకు ఐదు నెలలుగా వేతనం అందలేదన్న ఫిర్యాదుపై విచారణ జరిపారు. వేతనం బ్యాంకు ఖాతాలో జమ చేసినప్పటికీ ఉపసంహరించుకోలేదని అధికారులు వివరించగా, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హార్టికల్చర్, సూక్ష్మ నీటిపారుదల పథకాల కింద అవసరమైన గుంతల తవ్వకాలను ఉపాధి హామీ పథకం ద్వారా చేపడితే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని సూచించారు. ఎస్ఆర్‌బీసీ కార్యాలయంలో కారుణ్య నియామకంలో చేరిన ఉద్యోగి సర్వీసు రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన వినతిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. జిల్లాలోని 120 మత్స్యకార సంఘాల్లో ఎస్సీ సంఘాలు కేవలం మూడు మాత్రమే ఉన్నాయని, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా మరిన్ని సంఘాలకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగి ఎం. కరుణయ్యకు పదోన్నతి ఇచ్చినప్పటికీ పోస్టింగ్ ఇవ్వలేదన్న ఫిర్యాదుపై స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.

సమాజాభ్యున్నతికి ధర్మమే పునాది

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): ధర్మం అంటే వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశ శ్రేయస్సుకు మార్గదర్శకమైన జీవన విధానమని, ధర్మబద్ధమైన ఆలోచనలు, నైతిక విలువలు, పరస్పర గౌరవం, సేవాభావం ఉన్నచోటే శాంతి, సౌభ్రాతృత్వం, సర్వాంగీనాభివృద్ధి సహజంగా వికసిస్తాయని, ధర్మం వ్యక్తిని సద్గుణవంతునిగా తీర్చిదిద్దుతుందని, సద్గుణవంతులైన వ్యక్తులే ఆదర్శ కుటుంబాలను నిర్మిస్తారని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఆస్పరి మండలం, డి.కోటకొండ గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలి నిర్వహించిన భజనలు, స్వాత్మానందస్వామి చేసిన ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కె.గంగాధర రెడ్డి, డి.కె.హనుమంతు, కొండారెడ్డి, రామాంజనేయులు, అర్చకులు శ్రీనువాసులు, గోపాల్,రామిరెడ్డితోపాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

అవినీతిని రూపుమాపేందుకు ప్రజలు సహకరించాలి

డబ్బు డిమాండ్ చేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థలో అవినీతిని సమూలంగా రూపుమాపేందుకు ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ విభాగంలో ఆస్తి పన్ను, వి.ఎల్.టి. విధింపు, పన్ను సవరణ, పేరు మార్పు తదితర సేవలతో పాటు పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య, జనన-మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వంటి ఏ విభాగంలోనైనా సేవల కోసం ఎవరైనా అధికారి లేదా ఉద్యోగి డబ్బు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 9766కు లేదా నేరుగా కమిషనర్ సెల్ నంబర్ 8106228899 కు కాల్, ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్ సందేశం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అవసరమైతే ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, అందిన ప్రతి ఫిర్యాదుపై తానే సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల కోసం ఎవరికీ డబ్బులు చెల్లించవద్దని, అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.

మున్సిపల్ షాపులకు వేలంపాట నిర్వహించండి

షాపుల ఎదుట ఆక్రమణలు తొలగించాలి

మొండి బకాయిలు చెల్లించకపోతే సీజ్ చేయండి

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఖాళీగా ఉన్న దుకాణాలకు వెంటనే వేలంపాటలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రెవెన్యూ విభాగ అధికారులతో కలిసి పెద్ద మార్కెట్, కొండారెడ్డి బురుజు, కంట్రోల్ రూం, మద్దూర్‌నగర్, వినాయకఘాట్, గాంధీనగర్, సి.క్యాంపు ప్రాంతాల్లోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను పరిశీలించారు. 25 సంవత్సరాల లీజు కాలం పూర్తయిన మున్సిపల్ షాపులకు వెంటనే వేలంపాటలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. లీజుదారులు రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, ఇతర ఆక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల సమన్వయంతో తొలగించాలని సూచించారు. దీర్ఘకాలంగా అద్దె బకాయిలు చెల్లించని లీజుదారుల షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు. 25 సంవత్సరాల లీజు కాలం ముగిసిన అనంతరం వేలంపాటల నిర్వహణలో జాప్యం జరిగిన నేపథ్యంలో, అదనంగా షాపులను వినియోగించిన కాలానికి సంబంధించిన అద్దెను కూడా వసూలు చేయాలని స్పష్టం చేశారు. వేలంపాట ద్వారా షాపులు కేటాయించుకున్నప్పటికీ వాటిని స్వాధీనం చేసుకోకుండా, అద్దెలు చెల్లించకుండా ఉన్న లీజుదారులకు నోటీసులు జారీ చేసి, తిరిగి వేలంపాట నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపల్ ఆస్తుల పరిరక్షణతో పాటు ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, ఆర్‌వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కమిషన్ కట్టుబడి ఉంది

పెండింగ్ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదన

రెండేళ్లలో అట్రాసిటీ రహిత జిల్లాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్

నంద్యాల, జూన్ 02 (శ్రీచక్ర): షెడ్యూల్డ్ కులాల ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ పర్యటిస్తోందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు పాల్గొని షెడ్యూల్డ్ కులాల ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.చిన్నరాముడు, ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షమ్, డా.పి.గౌతం రాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం విజయవాడ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కమిషన్ స్వయంగా జిల్లాలకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటోందన్నారు. ప్రజలకు కమిషన్ పర్యటనకు సంబంధించిన సమాచారం చేరవేయడంలో కొంత సమాచార లోపం (కమ్యూనికేషన్ గ్యాప్) ఉన్న విషయాన్ని గుర్తించామని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఇతర జిల్లాలతో పోల్చితే అట్రాసిటీ కేసుల సంఖ్య తక్కువగా ఉండడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కమిషన్ వద్ద ఉన్న వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం 53 అట్రాసిటీ కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 11 కేసులకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన 42 కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. జిల్లాలో అట్రాసిటీ కేసుల నియంత్రణలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొంటూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను చైర్మన్ అభినందించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా, నిందితులకు సకాలంలో శిక్ష పడేలా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రతిపాదన పంపనున్నట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాలపై ఎలాంటి వివక్ష, వేధింపులు, అట్రాసిటీలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించిన ఆయన, రాబోయే రెండేళ్లలో కర్నూలు, నంద్యాల జిల్లాలను "అట్రాసిటీ ఫ్రీ జోన్"లుగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని కమిషన్ సంకల్పించిందన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొని ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందే వాతావరణం కల్పించడమే కమిషన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు అందిన వినతులు

1)గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామానికి చెందిన జి. రాజు తమ కుటుంబానికి చెందిన 5 ఎకరాల భూమిని జెఎస్డబ్ల్యూ (జీఐఐ) సిమెంట్ పరిశ్రమకు అప్పగించామని, భూమి ఇచ్చిన సందర్భంగా తమకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, ఇప్పటివరకు ఉద్యోగం కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొంటూ తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. 2)గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామానికి చెందిన ఈ. రాజు, సర్వే నెం.260లో తనకు చెందిన ఒక ఎకరం భూమిని జెఎస్డబ్ల్యూ (జీఐఐ) సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. భూమికి సంబంధించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు అర్జీ సమర్పించారు. 3)మిడ్తూరు మండలం సంకేసుల గ్రామానికి చెందిన ఎం. జయరాముడు తాను ఎలాంటి ఉద్యోగం లేదా వ్యాపారం చేయడం లేదని, ఆదాయపు పన్ను కూడా చెల్లించడం లేదని తెలిపారు. అయినప్పటికీ హౌస్ మ్యాపింగ్‌లో తాను ఆదాయపు పన్ను చెల్లింపుదారుడిగా నమోదై ఉండటంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందడం లేదని పేర్కొన్నారు. సంబంధిత వివరాలను సరిచేసి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు.

విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ



ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%–% దేశంలోనే అత్యుత్తమమైనవారు%–% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి.

ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు.

పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను అన్వేషించే ఈ ప్రాథమిక చర్చ మహమూదాబాద్ కేసులో ప్రశ్నను తప్పించుకోవడానికి ప్రయత్నించకూడదు. ఇంతకూ ఆ ప్రశ్నను బిఖ్‌చందాని పరిగణనలోకి తీసుకోనేలేదు. అధ్యాపకుల లేదా విద్యార్థుల ప్రతి సోషల్ మీడియా పోస్ట్‌కు లేదా వారు రాసిన ఒక పరిశోధనా వ్యాసానికి విశ్వవిద్యాలయం బాధ్యత వహించాలని ఎవరూ అడగడం లేదు. ఇదీ అసలు ప్రశ్న: ఒక విశ్వవిద్యాలయం తన విద్యా కుటుంబంలోని ఒక సభ్యుడు రాజకీయ కారణాలతో వేధింపులకు గురవుతున్నప్పుడు అతడికి బాసటగా ఉండాలా? వివాదం మొదలయీ మొదలవక ముందే అతడిని అతడి కర్మకు వదిలేయాలా? అతడికి న్యాయపరమైన మద్దతు ఇవ్వక పోయినప్పటికీ నైతిక మద్దతు అయినా ఇవ్వకూడదా? కనీసం మౌనంగా ఉండిపోకూడదా? శోచనీయమైన విషయమేమిటంటే సరిగ్గా ఈ విషయంలోనే అశోక వర్సిటీ ప్రతిస్పందన అసంతృప్తికరంగా ఉన్నది. ఆ సంస్థ తాను ప్రవర్తించిన తీరుకు భిన్నంగా వ్యవహరించి వుంటే బాగుండేదనిపిస్తుంది. మహమూదాబాద్ అరెస్ట్‌కు 'అశోక' ప్రథమ ప్రతిస్పందన, ఆ ప్రొఫెసర్ సోషల్ మీడియా పోస్ట్ సైనిక దళాలకు వ్యతిరేకంగా ఉన్నదనే డొంకతిరుగుడు వాదనను సమ్మతించిన విధంగా ఉన్నది. అరెస్ట్ అయిన అనంతరం మీడియా, ప్రభుత్వం మాదిరిగానే విశ్వవిద్యాలయమూ అతడు తప్పు చేసినట్టుగానే భావించినట్టు ఉన్నది. బిఖ్‌చందాని లేఖ మరో విధంగా భావించేందుకు ఆస్కారమివ్వడం లేదు. మహమూదాబాద్ తన రాజకీయ ఎజెండాకు 'అశోక'ను ఉపయోగించుకున్నాడనేది విశ్వవిద్యాలయ నిర్వాహకులు ఆక్షేపిస్తున్నారు. ఇందులో నిజం లేకపోలేదు. ఈ దృష్ట్యా తమ విద్యాకుటుంబంలోని బాధ్యతాయుత వ్యక్తి ఎవరైనా తన రాజకీయ చర్యలతో విశ్వవిద్యాలయానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండేలా ఒక నిర్దుష్టమైన విధానాన్ని రూపొందించుకోవాలి. భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన అధ్యాపకులతో వ్యవహరించే విషయంలో 'అశోక' ప్రతిస్పందన ఉదార దృక్పథంతో లేదనే విమర్శలు రావడం మహమూదాబాద్ విషయంలోనే మొదటిసారికాదు. అలాంటి ప్రతి సందర్భంలోనూ విశ్వవిద్యాలయం ఔదార్యరహితంగా, అసహిష్ణుతతో వ్యవహరించేందుకే మొగ్గుచూపినట్టుగా కనిపిస్తుంది. బిఖ్‌చందాని లేఖను విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుల నుంచి దాని విస్తృత విద్యా కుటుంబానికి సందేశంగా భావిస్తే అది ఒక అంతిమ హెచ్చరికను సూచిస్తున్నట్టు స్పష్టమవుతుంది. ఆ హెచ్చరిక తీవ్రంగా, స్ఫుటంగా, భీతిగొల్పే విధంగా ఉన్నది. అశోక వర్సిటీ నిర్వాహకులు ఎటువంటి ప్రతిబంధకాలలో పనిచేస్తున్నారో మనకు తెలియదు. ఉదారవాద భావాలు, విశాల దృక్పథాన్ని పెంపొందించేందుకు అంకితమైన ఒక విశ్వవిద్యాలయం అప్రజాస్వామిక, సంకుచిత పాలనా వ్యవస్థలో పనిచేయడమనేది దాని ఆశయాలు, లక్ష్యాల రీత్యా ఒక అసంగత విషయం. తమకు ఇబ్బందులు కలిగించే రాజకీయ చర్యలను ఇంకెంత మాత్రం సహించకూడదనే అభిప్రాయానికి అశోక వ్యవస్థాపకులు వచ్చి ఉండవచ్చు.

అసలు వర్సిటీ మనుగడకు, తమ వ్యాపార ప్రయోజనాలకు ఆపద వాటిల్లకుండా తమ స్వప్నాన్ని వారు సమర్థించుకోలేరు. ఇది అర్థం చేసుకోదగిన విషయమే. అయితే వారు తమ పరిస్థితిని నైతిక సూత్రాలు, నైతిక పరిగణనలను నొక్కి చెప్పే భాషలో వ్యక్తీకరించవలసిన అవసరం లేదు. మీరు సమర్థించలేని బాధితుడిని అపరాధానికి పాల్పడిన వాడుగా భావించకూడదు. ఉదారవాద విద్యా విలువల సంక్షోభానికి సంబంధించిన ఈ చర్చ అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు నిర్వాహకులకే పరిమితమవకుండా అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థినీ విద్యార్థులతో కూడిన విస్తృత అశోక విద్యా కుటుంబానికి విస్తరించాలి. మరి ఆ ఉన్నత విద్యా ధామంలో ఉదారవాద విద్యను కాపాడుకోవడంలో వారందరికీ విధిగా సంబంధముండి తీరాలి. ఈ దేశంలో ఉదారవాద విద్య నిజమైన విషాదం అశోక విశ్వవిద్యాలయంలో సంభవించింది మాత్రమే కాదు. సమున్నత విద్యా బోధన, పరిశోధనకు పేరు పొందిన జేఎన్‌యూ, డీయూ, హెచ్‌సీయూ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ మొదలైన వాటిని చెడగొట్టిన తీరుతెన్నులు కూడా ఆ విషాదకథలోకే వస్తాయి. విద్యార్థుల, అధ్యాపకుల పౌర ధర్మ క్రియాశీలతను ఉన్నతశ్రేణి విద్యా సంస్థలు, సంపద్వంతులు అయిన వాటి దాతలు సమర్థించరు. ప్రజలే ఆ చైతన్యశీల క్రియాశీలతను సమర్థించాలి, కాపాడుకోవాలి. ఇది చెప్పేందుకు మనకు ఒక చాట్ బాట్ అవసరం లేదు.

ఆ చీకటి రోజుల్లో నేను-నా దేశం

వర్తమానం గతంతో ముడివడివుంటుంది. మన ప్రజాస్వామ్య వక్రగతికి ఒక పూర్వ దృష్టాంతంఎమర్జెన్సీ. ఈ జూన్ 26కు సరిగ్గా యాభై సంవత్సరాల క్రితం ఆ 'చీకటి అధ్యాయం' మొదలయింది. నేను నాలో ఆ చీకటి రోజుల గురించి వివరంగా రాశాను. అత్యవసర పరిస్థితి కాలంలో భారతదేశ చరిత్ర గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఎమ్మా టార్లో గ్యాన్ ప్రకాశ్ క్రిస్టొఫెజ్‌ఫెలాట్, ప్రతినావ్ అనిల్ సుగత శ్రీనివాసరాజు పుస్తకాలు చదవాల్సిందిగా సూచిస్తున్నాను. ఈ కాలమ్‌లో ఢిల్లీలో ఒక కళాశాల విద్యార్థిగా ఎమర్జెన్సీ కాలంలో నా వ్యక్తిగత అనుభవాలను రేఖా మాత్రంగా వివరిస్తాను. వీడని జ్ఞాపకాలవి. మే 1975లో నేను న్యూఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం పూర్తి చేశాను. వేసవి సెలవులకు డెహ్రాడూన్‌లో ఉండే నా తల్లిదండుల వద్దకు వెళ్లాను. సెలవుల్లో ఉన్నప్పుడే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. జూలై మూడవ వారంలో కళాశాల కేంపస్‌కు తిరిగివచ్చాను. ఎమర్జెన్సీ విషయం నా మనసులో లేనేలేదు. ప్రధాని ఇందిర తన ప్రత్యర్థులు అందరినీ ఖైదు చేయడం, దీని ప్రభావాలు, పర్యవసానాలు వర్తమాన, భావి భారతదేశంపై ఎలా ఉంటాయన్న విషయమై నేనేమీ ఆలోచించలేదు. అసలా విషయమే నాకు పట్టలేదు. అప్పుడు నా వయసు 17 సంవత్సరాలు మాత్రమే. కళాశాల క్రికెట్ జట్టులో నాకొక స్థానాన్ని దక్కించుకోవడం గురించే నా ధ్యాస అంతా. ఆ మాటకొస్తే స్టీఫెన్స్‌లోని నా సహపాఠాలు ఎవరికీ రాజకీయాల గురించి పెద్దగా ఆసక్తి లేనివారే. రాజకీయ వ్యవహారాల పట్ల మా ఉదాసీనతను కళాశాల పాలకవర్గం పనిగట్టుకుని ప్రోత్సహించేది. ఢిల్లీ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ యూనియన్ కార్యవర్గ స్థానాలకు ఎన్నికలు చాలా తీవ్ర పోటీతో జరిగాయి. ఆ ఎన్నికలలో ఓటు వేసేందుకు స్టీఫెన్స్ విద్యార్థులకు అనుమతి లేదు! విశ్వవిద్యాలయంలోని ఇతర కళాశాలల హిందూ, హన్స్‌రాజ్, రాంజాస్, కిరోరిమాల్ విద్యార్థులు అందరూ చాలా ఉత్సాహంగా ఆ ఎన్నికలలో పాల్గొన్నారు. సరే, ఢిల్లీకి మరో చివర జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న విశ్వవిద్యాలయం విద్యార్థులు అందరూ రాజకీయాలలో మరింత చురుగ్గా ఉండేవారు. మహాత్మాగాంధీ సన్నిహితుడు సి.ఎఫ్ అండ్రూస్ మా కళాశాలలో అధ్యాపకుడుగా ఉండేవారు.

ఈ విషయాన్ని మేము గొప్పగా, సగర్వంగా చెప్పుకునేవాళ్లం. మా కళాశాల నుంచి హర్ దయాళ్, బ్రిజ్‌కృష్ణ చండీవాలా మొదలైన స్వాతంత్ర్య సమరయోధులు వచ్చినప్పటికీ ముంబై, పూణే, కోల్‌కతా, చెన్నై, వారణాసి, అలహాబాద్, పాట్నా తదితర నగరాలలోని కళాశాల?లతో పోలిస్తే స్వాతంత్ర్యోద్యమానికి చేసిన దోహదం వెలవెలబోతుంది. రాజకీయాల పట్ల ఉపేక్ష స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగింది. స్టీఫెన్స్ నుంచి ప్రభవించిన ప్రతిభావంతులు సివిల్ సర్వీసెస్‌లో చేరేందుకు ప్రథమ ప్రాధాన్యమిచ్చేవారు. 1960 దశకంలో కొంతమంది మార్క్సిజం పట్ల ఆకర్షితులయ్యారుగానీ వారు కేవలం దారి తప్పినవారు మాత్రమే. వారి సమకాలికులు ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ పదవులనధిష్ఠించడమే లక్ష్యంగా పెట్టుకునేవారు. జర్నలిస్టులు, విద్యావేత్తలు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు అయినవారూ చాలా మంది ఉన్నారు. నాకు తెలిసిన స్టీఫెన్స్ కళాశాలకు గుణ విశేషాలు చాలా ఉన్నాయిగానీ రాజకీయాలలో క్రియాశీలంగా పాల్గొనడం వాటిలో ఒకటి కానేకాదు. మేము వర్తమానంలో నివసించేవాళ్లం, భవిష్యత్తు వర్తమానం అయినప్పుడు మాత్రమే దాని గురించి ఆలోచించేవాళ్లం. వేసవి సెలవుల అనంతరం జూలైలో కళాశాలకు తిరిగివచ్చాను. కళాశాలలో పరిస్థితులు యథాతథంగా ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుల నిర్బంధం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు మమ్ములను ఏ మాత్రం ప్రభావితం చేయలేదు. ఎప్పటిలాగానే పిచ్చాపాటీ చేసేవాళ్లం, సందడి చేసేవాళ్లం, ఆడుకునేవాళ్లం. 1975 ద్వితీయార్ధంలో క్రికెట్‌లో నా నైపుణ్యాలను మరింతగా మెరుగుపరచుకోవడంపై శ్రద్ధ పెట్టాను. అలాగే నా తోటివారు తమ తమ ప్రత్యేక అభిరుచులకు ప్రాధాన్యమిచ్చేవారు. షేక్స్పియర్ నాటకాలు చదవడం, బ్రిడ్జి ఆడడం, శాస్త్రీయ సంగీతం వినడం మొదలైన వాటిపై వారు అమితాసక్తి చూపేవారు. సరే, ఎమర్జెన్సీ కొనసాగుతూనే ఉన్నది. దానిమాటున జరుగుతున్న ఘోరాలూ మాకు మెల్లమెల్లగా తెలియవస్తున్నాయి. ప్రధానమంత్రి కుమారుడు సంజయ్‌గాంధీకి ప్రమేయమున్న ఉదంతాలు తెలిసినప్పుడు దిగ్భ్రాంతికి లోనవుతుండేవాళ్లం. విద్యార్థులు ఎంతగానో అభిమానిస్తుండే విజయన్ (ఉన్ని) నాయర్ విషయం సంజయ్ దృష్టికి వెళ్లింది. ఆయన, విజయన్ డెహ్రాడూన్ స్కూల్‌లో సహ విద్యార్థులు. ఇరువురికీ ఉమ్మడి స్నేహితుడు అయిన ఒక వ్యక్తి ద్వారా కళాశాల అధ్యాపకత్వాన్ని వదిలివేసి, 'దేశాన్ని పాలించడం'లో తనకు సహాయకారిగా ఉండేందుకు రమ్మని సంజయ్ ఆహ్వానించాడు. అయితే ఇందుకు విజయన్ ససేమిరా అన్నారు. తాను తన వృత్తిలో సంతృప్తికరంగా ఉన్నానని సంజయ్‌కు సమాధానమిచ్చారు. యూనివర్సిటీ కాఫీ హౌస్‌లో మేము ఒక వ్యక్తిని రోజూ చూస్తుండేవాళ్లం. ఆయన గడ్డం గోధుమ రంగులో ఉండేది. ఆయన సులోచనాలు కూడా అదే రంగులో ఉండేవి. గంటల తరబడి అక్కడే కూర్చునేవాడు. సదా కాఫీ తాగుతూ ఉండేవారు. కాఫీ కాకపోతే ధూమపానం. చివరకు మేము ఆ వ్యక్తి ఇంటెలిజెన్స్ బ్యూరో ఏజెంట్ అనే నిర్ధారణకు వచ్చాం. కేంపస్‌లో పరిస్థితుల గురించి వాకబ్ చేయడమే అతని విధి. అందుకే నిత్యం యూనివర్సిటీ కాఫీ హౌస్‌లో ఉండేవాడు. ఈ అనుభవాలతో, నాలో అప్పటివరకు నిద్రాణంగా ఉన్న రాజకీయ చైతన్యం మేలుకోవడం ఆరంభమయింది.

ఏప్రిల్ 1976 రెండో వారంలో ఒక రాత్రి ఆకాశవాణి ప్రభుత్వ కాకారాయుడు ఒకరు చేసిన ఓ వ్యాఖ్య నా రాజకీయ చైతన్యాన్ని జాగరూకం చేసింది. ఆ రాత్రి మేము ఒక ట్రాన్సిస్టర్ రేడియో చుట్టూ మూగి క్రికెట్ కామెంటరీ వింటున్నాం. పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో వెస్టిండీస్‌పై టెస్ట్ మ్యాచ్ చివరిరోజు అది. 400కు పైగా పరుగులు సాధిస్తేగానీ మన జట్టు విజయం సాధించే అవకాశం లేదు. మన లిటిల్ మాస్టర్ల ద్వయం సునీల్ గవాస్కర్, గుండప్ప విశ్వనాథ్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఇంకేముంది, ఆకాశవాణిలోని మన వ్యాఖ్యాత తన ఆనందాన్ని ఇలా వ్యక్తంచేశాడు: 'యే ఇందిరాగాంధీ కా దేశ్ హై! యే బీస్ సూత్రి కారికారమ్ కా దేశ్ హై!' (ఇది ఇందిరాగాంధీ భూమి! ఇది ఆమె ఇరవైసూత్రాల కార్యక్రమం అమలవుతున్న దేశం). ఈ వ్యాఖ్య విన్న వెంటనే అది దేశానికి చాలా అవమానకరంగా ఉన్నదని నేను భావించాను. క్రికెటర్లు తమ ప్రతిభాపాటవాలతో దేశానికి సాధించిన కీర్తిచంద్రికలను నిరంకుశ పాలకురాలు అయిన రాజకీయవేత్త ఘనతగా పేర్కొనడం మితిమీరిన భజనపరత్వం కాక మరేమిటి? 1977 సంవత్సరారంభంలో ఎమర్జెన్సీని ఎత్తివేసి సార్వత్రిక ఎన్నికలు ప్రకటించారు. ఇందిర, ఆమె కాంగ్రెస్‌ను వ్యతిరేకించే నాలుగు పార్టీల కలయికతో కొత్త జనతా పార్టీ ఆవిర్భవించింది. మా కళాశాలకు సమీపంలో ఉన్న మారిస్ చౌక్‌లో జనతా పార్టీ ర్యాలీ నొకదాన్ని నిర్వహించారు. వేలాది ఇతర విద్యార్థులతో పాటు నేనూ ఆ సభకు వెళ్లాను. సోషలిస్టు రాజ్ నారాయణ్ నెహ్రూలకీర్తిశేషులు, సజీవులు, పుట్టబోయేవారుపై తీవ్ర విమర్శలు చేశారు. నెహ్రూ సోదరి విజయలక్ష్మీ పండిట్ డెహ్రాడూన్ నుంచి ప్రత్యేకంగా వచ్చి ఆ ర్యాలీలో ప్రసంగించారు పౌర హక్కులు పునరుద్ధరించాలని, తన మేనకోడలి నియంతృత్వ పాలనకు చరమ వాక్యం పలకాలని ఓటర్లకు ఆమె పిలుపునిచ్చారు. పలువురు విద్యార్థి నాయకులు (మా కళాశాలకు చెందినవారు ఒక్కరూ లేరు), జనసంఘ్ నాయకుడు అటల్ బిహారీ వాజపేయి కూడా ఆ ర్యాలీలో ప్రసంగించారు. వాజపేయి ఉపన్యాసం శబ్ద సారళ్యంతో సంస్కారవంతంగాను, శ్రావ్యంగాను ఉన్నది. ఆయన హాస్యోక్తులు, చతురోక్తులకు శ్రోతలు పగలబడి నవ్వారు. క్రికెటేతర వ్యవహారాలు, సెయింట్ స్టీఫెన్స్ కళాశాల వెలుపలి ప్రపంచంపై నా శ్రద్ధాసక్తులను ఆ బహిరంగ సభ ఇతోధికంగా పెంచింది. ఈ ర్యాలీ అనంతరం కొద్దివారాలకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఓట్ల లెక్కింపు ఆరంభమయింది. నేనూ, నా స్నేహితుల బృందం పలు ప్రధానపత్రికల ప్రధాన కార్యాలయాలు ఉన్న బహదూర్ షా జాఫర్ మార్గ్‌కు వెళ్లాము. ఇంటర్నెట్ అప్పటికి ఇంకా సుదూర భావి అద్భుతమే. విశ్వసనీయమైన సమాచారానికి ఆకాశవాణి, దూరదర్శన్‌పై ఆధారపడే పరిస్థితి లేదు. ఒక పత్రికా కార్యాలయం బయట ఒక పెద్ద బ్లాక్ బోర్డ్‌పై ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు ఫ్లాష్ అవుతున్నాయి. అమేథీలో సంజయ్‌గాంధీ ఓడిపోయాడన్న వార్త వచ్చినప్పుడు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. రాయబరేలీలో ఇందిర అపజయం పాలయ్యారని తెలియగానే మరింతగా హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. నిరంకుశ పాలన ఓడిపోయింది. వంశపారంపర్య రాజకీయాలు ముగిశాయి. అవునా? అయ్యో! యాభై సంవత్సరాల తరువాత నిరంకుశ పాలన, వంశపారంపర్య రాజకీయాలు రెండూ మనలను వెంటాడుతున్నాయి, పీడిస్తున్నాయి. కాకపోతే తేడా అల్లా ఇప్పుడు వాటికి వివిధ పార్టీలలో ప్రాతినిధ్యం ఉన్నదిబీ పరిపూర్ణ ఆలంబన కూడా లభిస్తోంది.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

జూన్ 5న వసతి గృహాలలో మొక్కలు నాటే కార్యక్రమం

స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరాలి

నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు కృషి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, జూన్ 02 (శ్రీచక్ర): స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా జూన్ 5న మొక్కలు నాటడం , నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల అమలు , నెట్ జీరో హెల్తీ క్యాంపస్ సంబంధిత అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల విద్యాసంస్థలు , సంక్షేమ వసతి గృహాలలో మరియు విద్యా సంస్థలను పర్యావరణమునకు హిత కేంద్రాలుగా మార్చడానికి కృషి చేయాలని తెలిపారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్యంతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు ద్వారా సొంతంగా విద్యుత్ తయారు చేసుకునే చర్యలు త్వరగా పూర్తి చేయాలని , పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలని సూచించారు. మియావాకి విధానంలో హైడెన్సిటీ మరియు అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్‌లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పావు ఎకరా (25 సెంట్లు) విస్తీర్ణంలో ఏడు లేయర్ల విధానంలో 750 ఔషధ మొక్కలు , 750 గుబురు పొదల మొక్కలు , 100 అతిపెద్ద మొక్కలు ,150 సాధారణ మొక్కలు ఈ విధంగా సుమారు 1625 మొక్కలను డి డబ్ల్యు ఎం ఏ గుర్తించిన 13 విద్యా సంస్థలలో వివిధ పండ్ల రకాల మొక్కల తో కూడా జూన్ 5న నాటే చర్యలు తీసుకోవాలని పిడి నరసింహారెడ్డిని ఆదేశించారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో వారి అవసరాలకు అనుగుణంగా ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 నాటికి మొక్కల ను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమగ్ర కార్యాచరణ ఉండాలని తెలిపారు. నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వేస్ట్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ,గ్రీన్ వాటర్ నిర్వహణలో భాగంగా సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు,గ్రే వాటర్ పిట్ లు , కిచెన్ వేస్ట్ పిట్ల ఏర్పాటు వారి సంఖ్య మరియు ఉత్పత్తి,వాడుక మేరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ పనులకు సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వారికి అవసరమైన ఫ్యాన్లు , లైట్లు , టాయిలెట్లు చక్కగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని , దోమలు ఈగలు రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని , మంచి త్రాగునీరు మరియు వాడుకోవటానికి నీరు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్లో మంచి స్థానంలో ఉంటామని విద్యార్థులు చక్కగా చదివి దేశానికి ఉపయోగపడతారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వచ్చే ఐ.వీ.ఆర్.ఎస్. ఫోన్ కాల్‌లకు ఏ విధంగా నంబరును నొక్కాలో తెలిపి మంచి పేరు తెచ్చే విధంగా చూసుకోవాలని తెలిపారు. వసతి గృహాల్లో మంచి త్రాగునీరు , లాయలెట్స్ వ్యవస్థ బాగా ఉండాలని విద్యార్థులు వచ్చే లోపు మిగిలిన అన్ని పనులు పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ మనోహర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇతర వసతి గృహాల , పాఠశాలలకు కావలసిన సౌకర్యాల విషయంలో డిపిఓ భాస్కర్ కల్పించుకొని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చాలా కాలంగా ఒకే చోట పని చేస్తున్న సిబ్బందిని కలెక్టర్ అనుమతి తీసుకుని మార్చాలని బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూనను ఆదేశించారు. వసతి గృహాల్లో త్రాగునీటి శాంపుల్ లను ఎప్పటికప్పుడు పరీక్షలు జరుపుకోవాలని , వంట చేసే సిబ్బంది , సెక్యూరిటీ వారు విద్యార్థులతో మంచి వ్యవహార శైలితో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక , బీసీ వెల్ఫేర్ ప్రసూన , ట్రైబల్ వెల్ఫేర్ సురేష్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , అడిషనల్ కమిషనర్ కృష్ణ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రఘు , డిపిఓ భాస్కర్ , నేడ్ క్యాప్ డి. ఓ. వీరేంద్ర , ఏపీఆర్జేసీ కోఆర్డినేటర్, నెట్ జీరో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు గంగాధర్ మరియు పద్మావతి , సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

పచ్చిగా కాదు.. ఈ కూరగాయలను ఉడకబెట్టి తింటేనే..

ఈ మధ్య కాలంలో చాలా మంది కూరగాయలను పచ్చిగా తినడానికి ఇష్టపడుతున్నారు. ఇలా తింటే పోషకాలు పుష్కలంగా అందుతాయని అనుకుంటారు. అయితే, కొన్ని కూరగాయలను పచ్చిగా తినడం కంటే ఉడికించి తింటే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. అలా ఉడకబెట్టడం వలన వాటిలోని పోషకాలు రెట్టింపు అవుతాయని అంటున్నారు. అయితే, ఏ కూరగాయలను ఉడకబెట్టడం మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

క్యారెట్‌జి : చాలా మంది క్యారెట్‌ను సలాడ్‌లా పచ్చిగానే తింటారు. కానీ క్యారెట్‌ను ఉడికిస్తే మంచిది. ఇలా చేయడం వల్ల అందులోని బీటా కెరోటిన్ శరీరానికి సులభంగా అందుతుంది. ఇది విటమిన్ గా మారి కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.

పాలకూరజి : పాలకూరను పచ్చిగా తినడం వల్ల దానిలోని ఆక్సాలిక్ ఆమ్లం శరీరానికి ఐరన్‌ను పూర్తిగా అందనివ్వదు. అయితే, పాలకూరను కొంచెం ఉడికిస్తే ఈ ఆమ్లం తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల ఐరన్, కాల్షియం శరీరానికి బాగా అందుతాయి

బ్రోకలీజి : బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు సి, కే పుష్కలంగా ఉంటాయి. కానీ దీన్ని పచ్చిగా తినడం మంచిది కాదు. బ్రోకలీని ఉడికించి తినడం వంచిది. ఇది జీర్ణ వ్యవస్థకు ఉపయోగపడుతుంది. థైరాయిడ్ పై ఎలాంటి ప్రభావం చూపించదు.

టమాటోజి : టమాటోను ఉడికిస్తే దాంట్లో ఉండే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ శరీరానికి ఎక్కువగా లభిస్తుంది. ఇది క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు వంటి వాటిని నివారించడంలో సహాయపడుతుంది.

బీట్‌రూట్‌జి : బీట్‌రూట్‌ను ఉడికిస్తే దానిలోని నైట్రేట్‌లు బాగా పనిచేస్తాయి. ఇవి రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి, బీపీ ను తగ్గిస్తాయి. అలాగే శరీర శక్తిని పెంచుతాయి.

చిలగడదుంప : చిలగడదుంపలు ఉడికిస్తే అందులోని బీటా కెరోటిన్ బాగా అందుతుంది. ఇది కంటి చూపు, చర్మం, రోగనిరోధక శక్తికి మంచిది.

లక్ష్మణఫలం.. ఇలాంటి ఎన్నో రోగాలను నయం చేసే రామబాణం..!

బాగా అలసిపోయినవారు లక్ష్మణ ఫలం తింటే వెంటనే శక్తిని పుంజుకుంటారు. ఈ పండులో బి విటమిన్లు ఉంటాయి. ఇవి శక్తి ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. లక్ష్మణ ఫలంలో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మారుస్తాయి. దీంతో ఆనీతాఫలం, రామాఫలం లాగే లక్ష్మణ ఫలం కూడా ఉంటుంది. దీనిని ఇంగ్లీష్‌లో ఆనోనా మ్యూరికాటా అని అంటారు. లక్ష్మణ ఫలంలో 12 రకాల క్యాన్సర్ కారక కణాలను నిర్మూలించే ఔషధగుణాలు ఉన్నట్లు పలువురు ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. లక్ష్మణఫల చెట్టు బెరడు, ఆకులు, విత్తనాలను ఆయుర్వేద వైద్య తయారీలో వాడుతున్నారు. ఈ పండు తరచూ తినటం వల్ల కడుపులో పురుగులను హరిస్తుంది. విష జ్వరాలను తగ్గించుటకు లక్ష్మణ ఫలాలు బాగా ఉపయోగపడతాయి. లక్ష్మణ ఫలం ఆకులతో తలలో పేలను నివారించేందుకు కూడా ఉపయోగిస్తారు. ఇందుకోస లక్షణ ఫలం ఆకులను ముద్దగా చేసి తలకు పట్టించుకుని బాగా మర్దన చేసుకోవడం జరుగుతోంది. పార్శ్వపు నొప్పి, మధుమేహం, మూత్రకోశ వ్యాధుల చికిత్సలో కూడా లక్ష్మణఫలాన్ని వాడుతున్నారు. బాలింతల్లో పాలు వృద్ధి చెందడానికి కూడా లక్ష్మణఫలం తగిన ఫలితాన్ని ఇస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్ల గింజలను పొడిచేసి నీళ్ళలో కలిపి రాసుకుంటే కండరాల నొప్పులు తగ్గుతాయని వినికిడి. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం. ఇంకా.. ఈ పండులో విటమిన్ సీ, విటమిన్ బీ1, విటమిన్ బీ2.. పుష్కలంగా లభిస్తాయట. కండరాల నొప్పి తగ్గడానికి, బాలింతల్లో పాల వృద్ధికి, పార్శ్వపు నొప్పి, షుగర్, మూత్రకోశ వ్యాధుల చికిత్సలోనూ లక్ష్మణఫలాన్ని ఉపయోగిస్తారట. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం.

నేరేడు పండ్లు, గింజలు తింటే..

దెబ్బకు షుగర్ కంట్రోల్!

ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రతి సీజన్‌లో ఆయా కాలాల్లో వచ్చే సీజనల్ పండ్లు మార్కెట్లో దర్శనమిస్తూ ఉంటాయి. అవి ఆయా ప్రత్యేక సీజన్‌లోనే దొరకుతాయి. అంతేగానీ మానకు కావలసినప్పుడు అవి దొరకవు. కాబట్టి ఏడాది పొడవునా దొరకని సీజనల్ పండ్లను ఎక్కువగా తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. అందువల్ల ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబతున్నారు.

నేరేడు పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

నేరేడు పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తహీనతను తొలగిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..!

పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి. ఒక పట్టు చీర నాణ్యత అది నేసిన పట్టు నూలుపై ఆధారపడి ఉంటుంది. అసలైన బెనారస్ చీరలు మల్బెరీ సిల్క్ అనే స్వచ్ఛమైన పట్టు నూలుతో చేస్తారు. ఈ నూలు మృదువుగా, మెరిసేలా ఉంటుంది. దీనికి ప్రత్యేక మెరుపు కనిపిస్తుంది. నిజమైన పట్టును గుర్తించడానికి సిల్క్ మార్క్ అనే అధికారిక గుర్తింపు చూసుకోవడం మంచిది. బెనారస్ చీరల ప్రత్యేకత వాటిలోని చక్కటి జరీ డిజైన్. ఇది సాధారణంగా బంగారం లేదా వెండి పూతలు వేసిన దారంపై నేసి ఉంటుంది. నిజమైన జరీ ఉన్న చీరలలో వెండి మీద బంగారు పూత ఉంటుంది. కొన్నిసార్లు రాగి దారంపై పూత వేస్తారు. అయితే తక్కువ ధరల్లో దొరికే చీరలలో నకిలీ జరీ వాడతారు. చీరను వెనుకకు తిప్పి చూడండి. ముందు భాగంలో ఉన్న డిజైన్ అలాగే వెనుకవైపు కనిపిస్తే అది చేతితో నేసిన హ్యాండ్ లూమ్ చీర అవుతుంది.

బెనారస్ చీరలు చాలా ప్రత్యేకమైన చేతితో నేసే పద్ధతితో తయారు చేస్తారు. మెషీన్ పనిలా కాకుండా చేతి పని వల్ల కొద్దిగా తేడా కనిపిస్తుంది. ఇది అసలైనదని చెబుతుంది. ఈ చీరలలో జాలా లేదా జాక్వర్డ్ అనే ప్రత్యేక పద్ధతిని ఉపయోగించి ముఖ్య భాగాల్లో అంచులపై అందమైన డిజైన్లు నేసి ఉంటాయి. స్వచ్ఛమైన పట్టు మెరిసే జరీ వాడటం వల్ల ఈ చీరలు ఇతర పట్టు చీరల కంటే కొంచెం బరువుగా కనిపిస్తాయి. మీ చేతిలో చీరను పట్టుకుని చూసినప్పుడు బరువుగా అనిపిస్తే అది నాణ్యమైన పట్టు చీరే. తక్కువ నాణ్యత ఉన్న చీరలు మృదువుగా, వదులుగా ఉంటాయి. బాగా నేసిన చీరలు నాణ్యతలో మంచి విలువ కలిగి ఉంటాయి. ఒక మంచి పట్టు చీరను తయారు చేయడానికి సమయం, నైపుణ్యం ఖరీదైన పదార్థాలు అవసరం. అందుకే అసలైన పట్టు చీరలకు ధర కూడా ఎక్కువగా ఉంటుంది. చాలా తక్కువ ధరకు దొరికే చీరలు సాధారణంగా కలిపిన పట్టు లేదా కృత్రిమ నూలుతో తయారై ఉంటాయి. మీరు ఎంచుకునే చీరకు సిల్క్ మార్క్ సర్టిఫికేట్ ఉండేలా చూసుకోవాలి. చాలా నమ్మకమైన షాపుల నుండి మాత్రమే కొనడం ఉత్తమం. నకిలీ చీరల నుంచి దూరంగా ఉండటానికి ఇది మంచి మార్గం. ఈ సూచనలు గుర్తుంచుకుంటే.. మీరు అసలైన, నాణ్యమైన, అందమైన పట్టు చీరను సులభంగా ఎంచుకోగలరు.పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..! పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి.

200 డిగ్రీల వేడి నీళ్ల నది.. దిగితే అంతే సంగతులు.. ఎక్కడ ఉందంటే.?





ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు . ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడు ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా! అమెరికాలో అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా%ా%! అమెరికాలో%ా% అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు.

అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది.. అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది..

అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.

ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి. ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి.

మన దేశంలో ప్రకృతి అందాల మధ్య యోగా సాధనకు బెస్ట్ ప్లేసెస్ ఇవే..



ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు. కనుక మీరు కూడా మొదటిసారి యోగా సాధన చేయబోతున్నా లేదా క్రమం తప్పకుండా చేయబోతున్నా.. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రశాంతమైన , సహజ సౌందర్య ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. ఈ ప్రదేశాల్లో యోగా చేయడం ద్వారా శాంతిని పొందుతారు. అంతేకాదు శరీరానికి కూడా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యోగా ప్రియుల కోసం భారతదేశంలో చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అన్వేషించి అక్కడ యోగా సాధన చేయవచ్చు. ఇక్కడ యోగా కూడా నేర్చుకోవచ్చు. అంతేకాదు బిజీ జీవితం నుంచి కొంత సమయం కేటాయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక యోగాసనాలను సాధన చేయవచ్చు. యోగా సాధన మీ శరీరానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో సందర్శించడానికి చాలా ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ సహజ సౌందర్యాన్ని చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశాలు సాహస కార్యక్రమాలకు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఇంట్లో లేదా దగ్గర్లోని పార్కులో యోగా చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తే.. ఈ యోగా దినోత్సవం రోజున భారతదేశంలోని కొన్ని అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. పర్వతాలు, చుట్టూ ఉన్న పచ్చదనం అందమైన దృశ్యాలను చూడటంతో పాటు మీరు యోగా చేయగల ప్రదేశాలను ఎంచుకుని ఈ ప్రదేశాలను అన్వేషించవచ్చు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

రిషికేశ్, ఉత్తరాఖండ్: రిషికేశ్‌ను యోగా రాజధాని అని పిలుస్తారు. గంగా నది ఒడ్డుకు వెళ్లి ఇక్కడ యోగా చేయవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తారు. రిషికేశ్‌లో యోగా నేర్చుకోవాలనుకుంటే.. ఇక్కడ పరమార్థ నికేతన్, శివానంద్ ఆశ్రమం, సాధన మందిరం, హిమాలయ యోగా ఆశ్రమం వంటి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. రిధర్మశాల, హిమాచల్ ప్రదేశ్: హిమాలయాల ఒడిలో ఉన్న ధర్మశాల యోగాకు సరైన ప్రదేశం. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ధ్యానానికి ఉత్తమమైనది. ధర్మశాలలోని సహజ సౌందర్యాన్ని ఆరాధించడం వల్ల యోగా ఆనందం మరింత పెరుగుతుంది. ఇక్కడ భాగ్సు యోగా సెంటర్, సిద్ధి యోగా, యూనివర్సల్ యోగా సెంటర్, యోగా ఇండియా వంటి కొన్ని ప్రసిద్ధ యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ యోగా నేర్చుకోవచ్చు. గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

కేరళ: కేరళ దాని సహజ సౌందర్యానికి మాత్రమే కాదు ఆయుర్వేద చికిత్స , యోగాకు కూడా ప్రసిద్ధి చెందింది. యోగా ప్రియులకు ఇంతకంటే ప్రశాంతమైన , అందమైన ప్రదేశం మరొకటి ఉండదు. ఈ నగరంలో శివ ఋషి యోగా, ఏకం యోగ శాల, ??ఋషికేశ్ యోగాపీఠ్ వంటి అనేక యోగా కేంద్రాలు ఉన్నాయి, ఇక్కడ ఎవరైనా సరే ఆసక్తి ఉంటే యోగాలో శిక్షణ పొందవచ్చు.

పాండిచ్చేరి: చేయడానికి ప్రశాంతమైన ప్రదేశం కోసం చూస్తున్నట్లయితే.. తమిళనాడులోని పాండిచ్చేరి నగరం ఉత్తమమైనది. పాండిచ్చేరి ఆశ్రమాలు యోగా, ధ్యానానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ అనేక రకాల యోగాసనాలు నేర్పించే అనేక శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. చందు ఆశ్రమం, తిరుమూలర్ యోగా కేంద్రం, ఆనందమయ యోగా కేంద్రంలో ప్రశాంతంగా యోగా చేయవచ్చు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఇంట్లో లేదా తోటలో యోగా చేయడానికి బదులుగా భారతదేశంలోని 5 అందమైన ప్రదేశాల్లోని అందమైన దృశ్యాలను చూస్తూ యోగా చేయవచ్చు. రిషికేశ్ నుంచి గోవా వరకు, యోగాను సులభంగా నేర్చుకోగల అనేక యోగా శిక్షణా కేంద్రాలు ప్రతిచోటా ఉన్నాయి.

ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?

చికెన్ అంటే చాలా మందికి ఇష్టం. మార్కెట్ లో తక్కువ ధరలో దొరికేది బ్రాయిలర్ చికెన్ అయినా.. ఆరోగ్యపరంగా దీనికి తక్కువ మార్కులే వేయాలి. ఇది త్వరగా పెరిగేలా మందులు వాడుతారు. కానీ మన పాత కాలపు నాటుకోడి మాత్రం ఆరోగ్యానికి చాలా మంచిదని పేరు పొందింది. బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరలో దొరుకుతుంది. కానీ ఇది కృత్రిమంగా పెరుగుతుంది. దాని పెంపకం సమయంలో హార్మోన్లు, యాంటీబయాటిక్స్ వంటివి ఎక్కువగా వాడతారు. దీని వల్ల దీన్ని తరచుగా తినేవారికి కొలెస్ట్రాల్ పెరగడం, తక్కువ రోగనిరోధక శక్తి, హార్మోన్లు సమతుల్యం కాకపోవడం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. నాటుకోడి సహజంగా పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ పెరిగే ఈ కోడి శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇది ఎలాంటి మందులు లేకుండా పెరిగే కోడి. ఆరోగ్యానికి చాలా మంచిది.

నాటుకోడిలో ప్రొటీన్లు అధికం
కొందరికి అవసరమైన తక్కువ కొవ్వు
శరీరం పెరుగుదలకు సాయపడుతుంది
బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక
రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది

నాటుకోడి మాంసం శరీరానికి అవసరమైన పోషకాలను ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. అలసట తగ్గించి శక్తినిస్తుంది. ఇంకా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. నాటుకోడిలో ఉండే విటమిన్ డి, కాల్షియం, బీ12 విటమిన్లు వంటి పోషకాల వల్ల

నరాలు బలపడతాయి
ఎముకలు గట్టిగా అవుతాయి
శారీరక శ్రమ తగ్గి శక్తి పెరుగుతుంది
ఆడవారికి, గర్భిణీ స్త్రీలకు నాటుకోడి

నాటుకోడి గుడ్లలో ఉన్న ప్రొటీన్, కాల్షియం గర్భిణీ స్త్రీలకు, వారి కడుపులోని శిశువులకు అవసరమైన పోషకాలను ఇస్తుంది. పురుషుల్లో నరాల బలహీనత, వీర్యం నాణ్యతకు సంబంధించిన సమస్యలను కూడా తగ్గించడంలో ఇది సహాయపడుతుంది నాటుకోడి ఆరోగ్యానికి మంచిదైనా బీపీ లేదా కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. వేయించి తినడం కన్నా కూరగా చేసుకుని గ్రిల్ చేసిన రూపంలో తినడం మంచిది. ఎక్కువ నూనె వాడితే దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. ధర పరంగా బ్రాయిలర్ చికెన్ చవకైనా, ఆరోగ్యానికి హానికరం కావచ్చు. నాటుకోడి అయితే ఖరీదైనా, సహజమైన శక్తిని, పోషకాలను అందించే గొప్ప ఆహారం. క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో తీసుకుంటే శరీరానికి ఆరోగ్యం, శక్తిని అందించే మంచి ఎంపిక ఇది.

ఆదిత్య బిర్లా నుంచి సూపర్ టర్మ్ ప్లాన్.. అద్భుతమైన బెనిఫిట్స్..!

హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ప్లాన్.. భారతదేశపు విభిన్న ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్లో భాగమైన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సరికొత్త ఏబీఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నిర్దిష్ట లక్ష్య ఆధారిత ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

సూపర్ టర్మ్ ప్లాన్ అందించే మూడు రకాల కవరేజీ ఆప్షన్లు: లెవెల్ కవర్ ఇది పాలసీ టర్మ్ అంతటా స్థిరంగా నిర్దిష్ట సమ్ అష్యూర్డ్‌ను అందిస్తుంది. పాలసీదారు మరణానంతరం ఈ మొత్తం ఒకేసారి, లేదా నెలవారీ ఆదాయం రూపంలో, లేదా ఈ రెండింటిని చెల్లిస్తుంది. పెరిగే కవరేజీ దీని ప్రకారం కాలక్రమేణా కవరేజీ పెరుగుతుంది. ఏటా సమ్ అష్యూర్డ్ 5 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) పెరుగుతుంది. రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్: పాలసీ మెచ్యూర్ అయ్యేంత వరకు పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో డెత్ బెనిఫిట్‌తో పాటు కట్టిన మొత్తం ప్రీమియంలు 100 శాతం వాపసు ఉంటుంది.

ప్రయోజనాలు: సమగ్ర ఆరోగ్య నిర్వహణ: పటిష్టమైన లైఫ్ ప్రొటెక్షన్‌తో పాటు పాలసీ టర్మ్ అంతటా హెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసులు అందించేలా ఈ ప్లాన్ రూపొందించింది. తద్వారా పాలసీదారులు తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తూనే, తమ ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించుకుంటూ, సంరక్షించుకునేందుకు వీలవుతుంది.

ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్: జీవితకాలంలో వివాహం, పిల్లలు పుట్టడం లేదా గృహ రుణం వంటి సందర్భాలను బట్టి సమ్ అష్యూర్డ్‌ను పెంచుకునేందుకు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ను ప్రారంభంలోనే ఎంచుకోవాలి. నిర్దేశిత అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

తక్షణ క్లెయిమ్ చెల్లింపు: సూపర్ టర్మ్ ప్లాన్ 'ఇన్‌స్టంట్ పేమెంట్ ఆన్ క్లెయిమ్ ఇంటిమేషన్' సదుపాయాన్ని అందిస్తుంది. దీని ద్వారా క్లెయిమ్ నమోదైన ఒక పని దినంలోగా నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది.

డెత్ బెనిఫిట్స్: పాలసీదారులు ప్రారంభంలోనే మూడు పే-అవుట్ ఆప్షన్లు అంటే ఏకమొత్తం, నెలవారీగా సమాన స్థాయిలో ఆదాయం, లేదా ఈ రెండింటి (ఇన్‌కం ప్లస్ లంప్సమ్)ను ఎంచుకోవచ్చు.

వాయిదాలలో ప్రయోజనాలు: అదనంగా స్టాజర్డ్ డెత్ బెనిఫిట్ ఆప్షన్‌తో నామినీ ఐదేళ్ల వ్యవధిలో బెనిఫిట్స్‌ను నెలవారీ వాయిదాల రూపంలో కూడా పొందవచ్చు.

ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్: ఈ ప్లాన్‌లో కమ్యుటేషన్ ఆఫ్ ఇన్‌కం బెనిఫిట్ కూడా ఉంది. ఇన్‌కం బెనిఫిట్ అందుకునే వ్యవధిలో ఎప్పుడైనా సరే నెలవారీ ఆదాయ చెల్లింపులను ఏకమొత్తం కింద మార్చుకునేందుకు నామినీకి వెసులుబాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో మిస్టర్. కమలేష్ రావు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భద్రత, నిశ్చింతను కలిగించే బీమా పథకాలతో వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. సరళతరమైన కవరేజీ, పూర్తి స్థాయిలో హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు, క్రిటికల్ ఇల్‌నెస్, వైకల్యం సహా జీవితపు అనిశ్చితుల నుంచి కూడా భద్రతను అందించేలా సూపర్ టర్మ్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు.

కోట్లాది మంది సభ్యులను హెచ్చరించిన ఈపీఎఫ్‌వో.. ఎందుకో తెలుసా

పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) తన సభ్యులను థర్డ్ పార్టీ ఏజెంట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఖాతాకు సంబంధించిన చాలా ముఖ్యమైన, ప్రైవసీ సమాచారాన్ని మరే ఇతర వ్యక్తితోనూ పంచుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. దీని వల్ల ఎలాంటి ప్రమాదం, మోసాన్ని నివారించవచ్చని తెలిపింది. తమ పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. లో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు లేదా మాజీ ఉద్యోగులు 7 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈపీఎఫ్‌వో ప్రకటన ప్రకారం.. అనేక సైబర్ కేఫ్ ఆపరేటర్లు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు అధికారికంగా పూర్తిగా ఉచిత సేవలకు సభ్యుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. చాలా సందర్భాలలో ఈ ఆపరేటర్లు ఆన్‌లైన్ ఫిర్యాదు ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తారు. దీనిని ఏ సభ్యుడు అయినా ఉచితంగా ఉపయోగించవచ్చు. ఈపీఎఫ్‌వో సంబంధిత సేవల కోసం థర్డ్ పార్టీ కంపెనీలు లేదా ఏజెంట్లను సందర్శించడం లేదా సంప్రదించకుండా సంబంధిత వారిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొంది. ఎందుకంటే ఇది వారి ఆర్థిక డేటాను బహిరంగపరచవచ్చు. అలాగే, సంస్థలకు అధికారం ఇవ్వదు. క్లెయిమ్ దాఖలు, బదిలీలు, కేవైసీ అప్‌డేట్, ఫిర్యాదుల ప్రక్రియతో సహా అన్ని ఈపీఎఫ్‌వో సేవలు పూర్తిగా ఉచితం. సులభంగా అందుబాటులో ఉండే ఈ సేవల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లకు లేదా సైబర్ కేఫ్‌లకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని సభ్యులను ఈపీఎఫ్‌వో కోరింది. సహాయం కోసం, సభ్యులు అధికారిక వెబ్‌సైట్ లో జాబితా చేయబడిన ప్రాంతీయ కార్యాలయాలలో ఈపీఎఫ్‌వో హెల్ప్‌లైన్‌లు లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను లను కూడా సంప్రదించవచ్చని తెలిపింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం.. బలమైన ఫిర్యాదు, పర్యవేక్షణ, పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. దీనిలో సభ్యుల ఫిర్యాదులను (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) లేదా (గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసి, వాటిని సకాలంలో పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోలో మొత్తం 16,01,202 ఫిర్యాదులు మరియు లో 1,74,328 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 98 శాతం ఫిర్యాదులను కాలపరిమితిలోపు పరిష్కరించారు.

కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు

దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో.. ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు: అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

ప్రణాళికతో మెరుగదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం. ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి. క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి. క్రెడిట్ స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు..

డిమాండ్‌పై వర్షాల ప్రభావం

రుతుపవనాల కదలికలతో ఈసారి వర్షాకాలం ముందుగానే రావడం వల్ల మార్కెట్‌లో సిమెంట్ గిరాకీ ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ చెప్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ డిమాండ్ దాదాపు 75 శాతానికి పరిమితమైందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇది 77 శాతంగా ఉన్నదని గుర్తుచేస్తున్నది. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) కూడా సిమెంట్ గిరాకీ సన్నగిల్లే వీలుందని అంటున్నది.

అధిక సరఫరాతో..

మార్కెట్‌లోకి డిమాండ్‌కు మించి సిమెంట్ సరఫరా కావడంతో దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు కొంతమేర పడిపోయినట్టు వ్యాపార, పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. తూర్పు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తేలింది. సహజంగానే వర్షాలు పడితే నిర్మాణ పనులు ఆగిపోతాయి. ఇండ్లు, ఇతర ప్రాజెక్టులు నిలిచిపోతాయి. దీంతో వర్షాకాలంలో ఎప్పుడైనా సిమెంట్‌కు గిరాకీ తక్కువే. అయితే ఈ ఏడాది వర్షాకాలం ముందుగానే వచ్చింది. మే నెలలోనే చాలాచోట్ల వర్షాలు విస్తారంగా పడటం మొదలైంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. దీనికితోడు కంపెనీలు ఉత్పత్తిని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తీసుకురావడంతో రేట్లు కూడా పడిపోయినట్టు చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో 5 నుంచి 6 శాతానికే వృద్ధిరేటు పరిమితమైంది. 2020-21 కరోనా సమయంలో తర్వాత ఈ స్థాయి వృద్ధి కనిపించడం ఇదే.

ఎంఎస్ఎంఈ పాలసీ పుట్టిళ్కే!

ముందుకు కదలని మార్గదర్శకాల ఫైలు

సచివాలయం నుంచి పరిశ్రమల శాఖకు తిరిగొచ్చిన వైనం

రాయితీలకు రేవంత్ సర్కారు మంగళం?

కనీస ప్రోత్సాహకాలూ కల్పించలేని దుస్థితి

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు సంబంధించిన కొత్త పాలసీని అమలు చేయకుండా ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డైలమాలోకి నెట్టింది. ఎంఎస్ఎంఈ-2024 పాలసీ మార్గదర్శకాల ఫైలును సచివాలయం నుంచి తిరుగు టపాలో మళ్లీ పరిశ్రమల శాఖకే చేరింది. గతంలో బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన 'టీఎస్-ఐపాస్' చట్టంలోని అంశాలనే స్వల్ప మార్పులతో కొత్త ఎంఎస్ఎంఈ పాలసీలో చేర్చారు. ఇది అమల్లోకి రావాలంటే ప్రభుత్వం తగిన మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులివ్వాలి. కానీ 8 నెలలు దాటినా కాలేదు.

ఉద్దేశపూర్వక జాప్యమే?

ఎంఎస్ఎంఈ పాలసీని అమలు చేస్తే పరిశ్రమలకు అనుమతులు, సబ్సిడీలు ఇవ్వాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆ పాలసీని జాప్యం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. నిధుల కొరత వల్ల పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించే పరిస్థితి లేనందునే ఈ విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. రూ.3 లక్షల్లోపు పెట్టుబడితో చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టుకునేవారికి 'యువ వికాసం' పథకం కింద 60 నుంచి 80% వరకు రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అలా ఆ పథకాన్ని కొంత కాలంపాటు అమలు చేసి ఎంఎస్ఎంఈ పాలసీని ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించబోతున్నదని, అందుకే మార్గదర్శకాల ఫైలులో పురోగతి లేదన్న ప్రచారం జరుగుతున్నది. కానీ యువ వికాసానికి, ఎంఎస్ఎంఈ పాలసీకి చాలా తేడా ఉన్నది. ప్రభుత్వం ఈ రెండింటికీ ముడిపెట్టి పారిశ్రామిక రాయితీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.

పడకేసిన పరిశ్రమల శాఖ

దేశంలో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో 95 శాతానికిపైగా రూ.10 కోట్లలోపు పెట్టుబడితో కూడిన ఎంఎస్ఎంఈలే. రాష్ట్రంలో ఇలాంటి పరిశ్రమల ఏర్పాటుకు టీజీఐఐసీతోపాటు పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. భారీ పరిశ్రమలకు క్యాబినెట్ ద్వారా అనుమతులు మంజూరవుతాయి. కాగా, కొత్త ఎంఎస్ఎంఈ పాలసీకి మార్గదర్శకాలు వచ్చేదాకా ప్రస్తుత పాలసీనే కొనసాగించాల్సి ఉంటుంది. అయినప్పటికీ పాత పాలసీకి అనుగుణంగా అనుమతులు ఇవ్వడాన్ని పరిశ్రమల శాఖ అధికారులు నిలిపివేశారు. ప్రోత్సాహకాల్లో చేసిన మార్పులనే కారణంగా చూపుతున్నారు.

దీంతో పరిశ్రమల శాఖకు పనిలేకుండా పోయింది.

టీ-ఐడియా' పథకం కింద తయారీ సంస్థలకు మూలధన పెట్టుబడిలో కనీస రాయితీ 25%, గరిష్ఠ రాయితీ రూ.30 లక్షలు.

మహిళల యాజమాన్యంలోని ఎంఎస్ఎంఈలకు 20% అదనపు రాయితీ, గరిష్ఠ రాయితీ రూ.20 లక్షలు.

ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు. 20% ఎంఎస్ఎంఈలకు కేటాయింపు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తీసుకునే బ్యాంక్ రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తు.

'టీ-ప్రైడ్' పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 50% రాయితీ. గరిష్ఠ రాయితీ పరిమితి కోటి రూపాయలకి పెంపు.

ఆన్‌లైన్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్..

ఈ చిట్కాలు పాటించాల్సిందే..!

ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు దేశంలో పొదుపును పెంచుకోవడానికి నమ్మదగిన మార్గంగా ఉంటుంది. ఎఫ్‌డీ ద్వారా ముందుగా నిర్ణయించిన వడ్డీ రేటుతో నిర్ణీత వ్యవధిలో సొమ్మును డిపాజిట్ చేస్తూ ఉంటూ ఉంటారు. ఎఫ్‌డీ చేయాలంటే కచ్చితంగా బ్యాంకుకు వెళ్లాలని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే ఆన్‌లైన్ ద్వారా ఎఫ్‌డీ ఖాతా తీసుకోవచ్చని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన పొదుపు ఎంపికల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయిన తర్వాత కాంపౌండ్ వడ్డీతో పాటు అసలు మొత్తాన్ని ఇస్తారు. ఇంట్లో నుంచే ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఖాతా తెరవచ్చని నిపుణుల చెబుతున్నారు. అయితే ఇలా ఖాతా తెరిచే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎఫ్‌డీ తెరవడానికి ముందు, వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వడ్డీ రేట్ల గురించి తెలుసకోవాలి. ముఖ్యంగా మెచ్యూరిటీ సమయంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఇప్పటికే కస్టమర్ అయితే మీ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. కొత్త వినియోగదారులు వ్యక్తిగత వివరాలను అందించడం ద్వారా, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఖాతాను సృష్టించుకోవాలి. బ్యాంక్ వెబ్‌సైట్ లేదా యాప్‌ని సందర్శించండి, మీ వివరాలు, డాక్యుమెంట్స్ సమర్పించి కొత్త ఖాతాను తెరవాలి. వీడియో ద్వారా కేవైసీ పూర్తి చేయాలి. లాగిన్ అయిన తర్వాత బ్యాంక్ డాష్‌బోర్డ్‌లో "ఫిక్సెడ్ డిపాజిట్" లేదా "డిజిటల్ ఎఫ్‌డీ" విభాగాన్ని గుర్తించాలి. మీరు తెరవాలనుకుంటున్న ఎఫ్‌డీ రకాన్ని బట్టి క్యుములేటివ్, నాన్-క్యుములేటివ్ లేదా పన్ను ఆదా వంటి ఎంపికలను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్, పాన్, నామినీ సమాచారం, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మొత్తం వంటి అవసరమైన వివరాలను నమోదు చేయాలి. మీ వివరాలను ధృవీకరించిన తర్వాత నెట్ బ్యాంకింగ్, యూపీఐ లేదా ఏదైనా ఇతర మద్దతు ఉన్న ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చెల్లింపు చేయాలి. పూర్తయిన తర్వాత మీ ఎఫ్‌డీ అధికారికంగా బుక్ చేస్తారు. అయితే ఎఫ్‌డీ దరఖాస్తును పూర్తి చేసే ముందు నిబంధనలు, షరతులను సమీక్షించాలి. ముందస్తు ఉపసంహరణ జరిమానాలు, వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ, పునరుద్ధరణ ప్రత్యామ్నాయాలపై శ్రద్ధ వహించాలని నిపుణులు చెబుతున్నారు.

బాలయ్య డ్యూయల్ షేడ్స్.. సెకండాఫ్‌లో రాజుగా ఊచకోత!

ఇప్పటికే రిలీజైన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తోనే ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా బయటకు వస్తున్న కథా విశేషాలు అంచనాలను మరింత పెంచుతున్నాయి. టాలీవుడ్‌లో మాస్ సినిమాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన నటసింహం నందమూరి బాలకృష్ణ, కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌కు తనదైన ముద్ర వేసుకున్న డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా సినిమా ఇప్పుడు ఇండస్ట్రీలో భారీ చర్చకు దారి తీస్తోంది. ఇప్పటికే రిలీజైన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తోనే ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా బయటకు వస్తున్న కథా విశేషాలు అంచనాలను మరింత పెంచుతున్నా యి. ముఖ్యంగా ఈ సినిమాలో బాలయ్య పాత్రను రెండు భిన్నమైన షేడ్స్‌లో డిజైన్ చేశారన్న టాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమాచారం ప్రకారం సినిమాలో ఒకటి ప్రస్తుత కాలానికి చెందిన పవర్‌ఫుల్ పాత్ర కాగా, మరొకటి భారీ ఫ్లాష్ బ్యాక్‌లో కనిపించే రాజసంగా ఉండే యువరాజు లేదా రాజు తరహా పాత్ర అని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్‌లో వచ్చే ఈ ఫ్లాష్ బ్యాక్ మొత్తం సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందట. గోపీచంద్ మలినేని ఈ ఫ్లాష్ బ్యాక్‌ను కేవలం యాక్షన్ కోసమే కాకుండా, బలమైన ఎమోషన్స్ తో నింపుతున్నారని సమాచారం. రాజ్యం, కుటుంబం, త్యాగం, ప్రతీకారం వంటి ఎలిమెంట్స్‌తో ఈ ట్రాక్ సాగుతుందని, ఇందులో బాలయ్య నటన మరోసారి ఫ్యాన్స్ కు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఈ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో బాలయ్య లుక్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని తెలుస్తోంది. ఈ సినిమా సాధారణ కమర్షియల్ యాక్షన్ డ్రామా కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ సెట్స్, వార్ ఎపిసోడ్స్, పీరియాడిక్ టచ్‌తో ఈ సినిమాను డైరెక్టర్ గ్రాండ్ విజువల్ స్పెక్టకల్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు టాక్. ముఖ్యంగా సినిమాలో ఈ డ్యూయల్ ఎమోషనల్ ట్రాక్ సినిమాకు ప్రధాన బలమవుతుందని అంటున్నారు. అదే సమయంలో సా. తమన్ మ్యూజిక్ కూడా ఈ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా మారనుంది. ఇప్పటికే రెండు ట్యూన్స్‌ను తమన్ ఫైనల్ చేసినట్లు సమాచారం. గతంలో బాలయ్య సినిమాలకు తమన్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా థియేటర్లలో ఊపు తీసుకొచ్చిందో తెలిసిందే. ఈసారి పీరియాడిక్ ఎలిమెంట్స్, యుద్ధ సన్నివేశాలు, ఎమోషనల్ ఫ్లాష్ బ్యాక్ వంటి అంశాల కారణంగా బీజీఎంకి మరింత ప్రాధాన్యం పెరిగింది. ముఖ్యంగా సెకండాఫ్‌లో వచ్చే ఎలివేషన్ సీన్స్‌కు తమన్ సంగీతం ప్రత్యేక బలం కానుందని అభిమానులు ఇప్పటి నుంచే అంచనాలు వేస్తున్నారు. ఇక వీర సింహారెడ్డి తర్వాత బాలయ్య– గోపీచంద్ మలినేని కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సహజంగానే భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరసింహారెడ్డితో బాక్సాఫీస్ వద్ద మాస్ హంగామా సృష్టించిన ఈ కాంబో, ఈసారి మరింత భారీ స్కేల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో పూర్తి స్థాయి మాస్ యాక్షన్ ట్రీట్ ఇచ్చిన గోపీచంద్, ఈసారి అదే మాస్‌కు బలమైన ఎమోషన్‌ను జోడిస్తున్నాడన్న టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ప్రస్తుతం మ్యూజిక్ సిట్టింగ్స్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి త్వరలోనే మరిన్ని క్రేజీ అప్‌డేట్స్ వచ్చే అవకాశముంది.

ఒక్క హీరోతో రెండు పాత్రలు డ్యూయల్ రోల్‌తో దుమ్మురేపిన సినిమాలు

మన అభిమాన హీరోని వెండితెరపై ఒక్క పాత్రలో చూడటానికే థియేటర్లలో ఫ్యాన్స్‌కు రెండు కళ్లు సరిపోవు. అలాంటిది అదే హీరో ఒకే సినిమాలో రెండు విభిన్న పాత్రల్లో కనిపిస్తే ఆ హంగామా మామూలుగా ఉండదు. అందుకే టాలీవుడ్‌లో డ్యూయల్ రోల్ సినిమాలకు ఎప్పుడూ విపరీతమైన క్రేజ్ ఉంటుంది. అప్పటి సీనియర్ ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలం నుండి ఇప్పటి జనరేషన్ స్టార్ల వరకు డ్యూయల్ రోల్స్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన ఆ క్రేజీ సినిమాల ముచ్చట్లు ఇప్పుడు చూద్దాం.. ఎన్టీఆర్, ఏఎన్నార్‌ల మార్క్ ద్విపాత్రాభినయం: తెలుగు సినిమాలో డ్యూయల్ రోల్‌కు ఒక పక్కా సక్సెస్ ఫార్ములా తెచ్చింది సీనియర్ ఎన్టీఆర్ అనే చెప్పాలి. ఇక ఆయన నటించిన సర్దార్ పాపారాయుడు, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి వంటి చిత్రాలలో తండ్రీకొడుకులుగా, విభిన్న శైలి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతంగా ఉండి బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. అలాగే అక్కినేని నాగేశ్వరరావు సైతం తన ఇద్దరుమిత్రులు, బాపు దర్శకత్వంలో వచ్చిన 'బుద్ధిమంతుడు' చిత్రాలలో ద్విపాత్రాభినయం చేసి ప్రేక్షకులను మెప్పించారు. సూపర్ స్టార్ కృష్ణ ప్రయోగాలు.. బాల నటుడిగా మహేష్: నటశేఖర కృష్ణ కూడా తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాలు చేశారు. ఆయన ద్విపాత్రాభినయం చేసిన కౌబాయ్ తరహా చిత్రం మహా మోసగాడు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. విశేషం ఏంటంటే, ఆయన కుమారుడు సూపర్ స్టార్ మహేష్ బాబు బాల నటుడిగా ఉన్నప్పుడే తండ్రి కృష్ణ దర్శకత్వంలో కొడుకు దిద్దిన కాపురం, అన్నాతమ్ముడు సినిమాల్లో డ్యూయల్ రోల్స్ పోషించి చిన్నప్పుడే సూపర్ హిట్లు అందుకోవడం విశేషం.బాక్సాఫీస్ దడదడలాడించిన బాలయ్య, ఎన్టీఆర్: ఇక ఇప్పటి తరం స్టార్లలో నందమూరి బాలకృష్ణ 'అఖండ' సినిమాలో ఒకవైపు రైతుగా, మరోవైపు అఘోరా (అఖండ)గా రెండు విభిన్న పాత్రల్లో ఊరమాస్ నటనతో ఇండస్ట్రీ హిట్ కొట్టారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ సైతం 'దేవర' చిత్రంలో తండ్రి (దేవర), కొడుకు (వర)గా నటించి వందల కోట్ల వసూళ్లు సాధించారు. ఇక అంతకుముందు తారక్ 'జై లవ కుశ'లో ఏకంగా మూడు విభిన్న పాత్రలు (త్రిపాత్రాభినయం) పోషించి నటుడిగా తన విశ్వరూపం చూపించారు. రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మ్యాజిక్: మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కూడా గ్లోబల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాలో డ్యూయల్ రోల్ చేసి అదరగొట్టారు.ఇక రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెట్టిన ఎఫర్ట్స్ మరియు ఆయన నటనకు ప్రేక్షకుల నుండి, అటు అభిమానుల నుండి సూపర్ మార్కులు పడ్డాయి. ఒకే సినిమాలో ఒకే హీరో రెండు విభిన్న రూపాల్లో కనిపిస్తే వచ్చే కిక్కే వేరు. నటుడిగా హీరోలకు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి, అటు ప్రేక్షకులకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ పంచడానికి ఈ డ్యూయల్ రోల్ స్టోరీలు ఎప్పుడూ బెస్ట్ ఛాయిస్. ఇక మరి మున్ముందు మన టాలీవుడ్ స్టార్ హీరోలు ఇలాంటి ద్విపాత్రాభినయాలతో ఇంకెన్ని వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి.

రామ్ చరణ్‌పై 'దురంధర్' ఒత్తిడి

టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్లకు అకస్మాత్తుగా సరికొత్త చిక్కులు, సవాళ్లు ఎదురవుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద దురంధర్, దురంధర్ 2 చిత్రాలు సృష్టించిన అసాధారణ ప్రభంజనం.. సాధించిన రికార్డు బ్రేకింగ్ వసూళ్లు భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సరికొత్త బెంచ్ మార్క్ సెట్ చేశాయి. కేవలం కలెక్షన్ల పరంగానే కాకుండా.. ఆ సినిమాల స్క్రీన్ ప్లే ఫార్మాట్, మేకింగ్ స్టాండర్డ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో ప్రస్తుతం టాలీవుడ్ రేస్‌లో ఉన్న టాప్ స్టార్స్ అందరూ తమ తదుపరి చిత్రాలతో అవే ప్రమాణాలను అందుకోవాలని.. రికార్డులను అధిగమించాలని తపిస్తుండటంతో అది కాస్తా తీవ్ర ఒత్తిడిని పెంచడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ఈ గట్టి పోటీలో అందరికంటే ముందుగా మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం –పెద్ది–పై అటు పరిశ్రమలోనూ, ఇటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాతో ఉత్తరాదిన బాక్సాఫీస్ వద్ద సరికొత్త వేవ్స్ క్రియేట్ చేయాలని చరణ్ గట్టిగా ప్లాన్ చేస్తున్నారు. దర్శకులు బుచ్చిబాబు సానా, సుకుమార్ అందించిన అద్భుతమైన కంటెంట్‌ను ఆయన బలంగా నమ్మారు. ఈ నమ్మకంతోనే నార్త్ ఇండియా మార్కెట్‌ను కొల్లగొట్టేందుకు చరణ్ రంగంలోకి దిగారు. హిందీ బెల్ట్‌లో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించేలా –పెద్ది– చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ట్రెండ్ సెట్ చేయడం కోసం గతానికి భిన్నంగా విభిన్నమైన ఉత్తరాది నగరాలను ఎంచుకుని ప్రమోషన్స్ చేస్తుండటం విశేషం. అయితే –దురంధర్– సృష్టించిన రికార్డులను దాటడం అంత తేలికైన విషయం కాదు. ఆ సవాల్‌ను స్వీకరిస్తూ చరణ్ చేస్తున్న ఈ వినూత్న ప్రచార వ్యూహాలు ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. కేవలం రామ్ చరణ్ మాత్రమే కాదు.. ఆ తర్వాత బాక్సాఫీస్ పోరులోకి రాబోయే ఇతర బాలీవుడ్ స్టార్ల సినిమాలతో పాటు, ఎన్టీఆర్, ప్రభాస్, మహేష్ బాబు, అల్లు అర్జున్ వంటి నలుగురు బిగ్ స్టార్లపై కూడా ఇదే తరహా ఒత్తిడి ఉండబోతోంది. ప్రస్తుత డిజిటల్ – ఓటీటీ యుగంలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించాలంటే కేవలం కంటెంట్ బాగుంటే సరిపోదు. ఉత్తరాది, దక్షిణాదితో పాటు ఓవర్సీస్‌లోనూ జనాల్లో పూనకాలు పెంచేలా భారీ ఎత్తున ఎంతో తెలివిగా ప్రచార ప్రణాళికలను రచించాల్సి ఉంటుంది. అప్పుడే ఆయా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్రను లిఖించగలవు. ప్రస్తుతం రామ్ చరణ్ –పెద్ది– సినిమా కోసం చేస్తున్న పబ్లిసిటీ స్టంట్ గనుక ఫలిస్తే అది మునుముందు విడుదల కానున్న సినిమాలకు ఒక రోడ్ మ్యాప్‌లా మారుతుంది. భవిష్యత్తులో కేవలం టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్లే కాకుండా, మిగిలిన దక్షిణాది హీరోలందరూ కూడా ఇదే బాటలో ప్రయాణించే ఆస్కారం ఉంటుంది. మరి –దురంధర్– తన ముందుంచిన సవాల్ ని మన పాన్ ఇండియా స్టార్లు ఏవిధంగా ఛేజ్ చేస్తారో వేచి చూడాలి.

హీరోయిన్లే గేమ్ ఛేంజర్లా?

రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ టాక్సిక్ ఇప్పటికే భారీ అంచనాలు సృష్టిస్తోంది. గీతా మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ యాక్షన్ డ్రామా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్నట్లు సమాచారం. కేజీఎఫ్ 2 తర్వాత యష్ నటిస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో ఆ మూవీపై అందరికీ ఆసక్తి నెలకొంది. అయితే తాజాగా యష్ చేసిన కామెంట్స్ సినిమాపై ఉన్న హైప్ ను మరింత పెంచేశాయి. సాధారణంగా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు పాటలు, గ్లామర్ లేదా హీరో చుట్టూ తిరిగే సన్నివేశాలకు పరిమితం అవుతుంటాయి. కానీ టాక్సిక్ లో మాత్రం ఆ ఫార్ములాను పూర్తిగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు యష్ వెల్లడించారు. ముఖ్యంగా సినిమాలో నటిస్తున్న స్టార్ హీరోయిన్లు నయనతార, కియారా అద్వానీ రోల్స్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వబోతున్నాయని తెలిపారు. సినిమాలో వారు కేవలం గ్లామర్ డాల్స్ గా కనిపించరని, స్ట్రాంగ్ పర్సనాలిటీ కలిగిన బ్యాడ్ యాస్ ఉమెన్ పాత్రల్లో కనిపించనున్నారని యష్ హింట్ ఇచ్చారు. అంతేకాదు, వారి పాత్రల్లో నెగెటివ్ షేడ్స్ కూడా ఉంటాయని చెప్పడంతో సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని విధంగా నయనతార, కియారా కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఉమెన్ రోల్స్ ఇంపార్టెన్స్ గురించి మాట్లాడిన యష్, "మా కథలో ప్రతి ఫిమేల్ రోల్ తన జీవితానికి తానే బాధ్యత వహించే వ్యక్తిగా కనిపిస్తుంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా నిలబడే స్ట్రాంగ్ పాత్రలు ఇందులో ఉన్నాయి. ప్రతి మనిషి జీవితంలో రాజకీయాలు, హింస, ఎమోషన్స్ ఉంటాయి. వాటిని మహిళా యాంగిల్ నుంచి చూపించినప్పుడు కథ మరింత ఆసక్తికరంగా మారుతుంది" అని తెలిపారు. యష్ చేసిన వ్యాఖ్యలతో టాక్సిక్ కేవలం యాక్షన్ మూవీ మాత్రమే కాదని, భావోద్వేగాలు, పవర్‌ఫుల్ క్యారెక్టర్లు కలిసిన ఇంటెన్స్ డ్రామాగా ఉండబోతుందని అర్థమవుతోంది. ముఖ్యంగా ఫిమేల్ లీడ్ రోల్స్ చుట్టూ కథలో కీలక మలుపులు తిరిగే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని అర్థమవుతోంది. ఇక టాక్సిక్ సినిమాను భారీ బడ్జెట్ తో కేవీఎన్ ప్రొడక్షన్స్ తెరకెక్కిస్తుండగా.. విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, స్టైలిష్ ప్రెజెంటేషన్ విషయంలో ఎలాంటి రాజీ పడటం లేదని సమాచారం. యష్ కూడా ఆ సినిమా కోసం ప్రత్యేక లుక్ తో పాటు తన రోల్ పై భారీగా వర్క్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ చేశాయి. మరోవైపు, సినిమాను ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. విడుదలకు ముందు భారీ ప్రమోషన్లు కూడా నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. యష్ ఇచ్చిన తాజా హింట్ తో ఇప్పుడు అభిమానుల్లో ఒకే చర్చ నడుస్తోంది.. టాక్సిక్ లో హీరో మాత్రమే కాదు.. హీరోయిన్లే అసలు గేమ్ ఛేంజర్స్ అవుతారా అని! మరేం జరుగుతుందో అంతా వేచి చూడాలి.

కామాఖ్యా దేవి ఆలయంలో సూర్య-జ్యోతిక ప్రత్యేక పూజలు.. వైరల్ అవుతున్న స్టార్ కపుల్ ఫోటోలు



కోలీవుడ్‌లో అత్యంత అభిమానాన్ని సంపాదించిన జంటల్లో సూర్య--జ్యోతిక జంటకు ప్రత్యేక స్థానం ఉంది. తెరపై తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ జంట, నిజ జీవితంలోనూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యక్తిగత జీవితాన్ని, కెరీర్‌ను సమతూకంగా కొనసాగిస్తూ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ప్రస్తుతం ఈ స్టార్ కపుల్ కెరీర్ పరంగా కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఇటీవల సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోగా, జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'సిస్టం' సినిమా కూడా మంచి స్పందనను అందుకుంది. వరుస విజయాలతో ఫుల్ హ్యాపీగా ఉన్న ఈ జంట తాజాగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లారు. దీనిలో భాగంగా సూర్య, జ్యోతిక కలిసి అస్సాంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామాఖ్యా దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడ కొన్ని ప్రత్యేక ఫోటోలకు పోజులిచ్చారు. సాంప్రదాయ దుస్తుల్లో సూర్య, జ్యోతిక ఎంతో సింపుల్‌గా, ప్రశాంతంగా కనిపించారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఫొటోలను పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఎవర్‌గ్రీన్ జంట", "సక్సెస్ తర్వాత దైవ దర్శనం చాలా మంచి విషయం", "ఇద్దరూ చాలా అందంగా ఉన్నారు", "ఇదే నిజమైన పవర్ కపుల్" అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, సూర్య ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, జ్యోతిక కూడా పలు కీలక కథలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఒకవైపు సినీ ప్రయాణం, మరోవైపు కుటుంబ జీవితం రెండింటినీ సమతూకంగా కొనసాగిస్తున్న ఈ స్టార్ జంట మరోసారి వార్తల్లో నిలిచింది.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com.